స్థాపితము 1926 రిజిష్టర్ నెం 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 232 | హైద్రాబాదు | 5—9—1963 | గురువారం | 4 పేజీలు 7 నయాపైసలు

100285

జంతువుకు బదులు మనిషి వేట

హైద్రాబాద్: సెప్టెం 4: కాకినాడ రేంజి అడవులలో గతరాత్రి షికారుకు వెళ్ళిన ఒకవ్యక్తి మరొకనిని జంతువు అనుకొని కాల్చిచంపిన ఉదంతం నేడు తెలియవచ్చింది. షికారు వెళ్ళిన అతను అడవిలో మంచెపై కూర్చొని వేటాడుటకు జంతువుకొరకై ఎదురు చూస్తుండగా చెట్ల మాటున ఏదో కదులుతున్నటుల సవ్వడి విన్పించింది. దానితో తుపాకిని ప్రేల్చాడు. కాని వెళ్ళి తాను చంపిన జంతువేమిటో అని చూడబోగా మనుష్యుడు చనిపడి ఉండుట కాన్పించింది. దీనితో భయం పుట్టి అతను పారిపోయాడు. అక్కడి గ్రామస్తులు చనిపోయిన వ్యక్తి చొక్కా కాములు అనే హరిజనుడని గుర్తు పట్టారు. పోలీసులు దర్యాప్తును ప్రారంభించారు.

తుది వేలం అమ్మకం

మరక్ పేటలో ఆఫీసర్ల కాలనీకి ఆనుకొని మహబూబ్ మ్యాన్షన్ ఆంధ్రా కాలనీ ఎదుట గల 972 చ. గజముల ప్లాటు 2 భాగములుగా వున్నది. అమ్ము, డైవ్వేస్టేషన్, మార్కెట్ కు సమీపమున మంచి ప్రదేశంలో వున్న దానిని 8-9-1963 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలంలో అమ్మబడును.

ఆర్. ఆర్. ఆక్షనీర్
గవర్నమెంట్, రిజిష్టర్డ్
ఉస్మాన్ గంజ్ ఎదుట, లోప్ ఖానా, హైదరాబాద్. (B.A.P.)

బొకారో ప్రాజెక్టు అమలుకు ప్రభుత్వ దీక్ష

త్వరలో పార్లమెంటులో భారీ పరిశ్రమల మంత్రి ప్రకటన చేసే అవకాశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

బొకారో ఉక్కు కర్మాగారాన్ని గూర్చి పార్లమెంటులో కొద్ది రోజులలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల మంత్రి చేయనున్న ప్రకటనలో ఈ ప్రాజెక్టును చేపట్టడానికి ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని స్పష్టం చేయబడుతుంది.

ఈ ప్రాజెక్టును ఏవిధంగా ప్రభుత్వం అమలు పరచనున్నదో భారీ పరిశ్రమల మంత్రి సుబ్రహ్మణ్యం వివరిస్తారు. యునైటెడ్ స్టేట్సు ఈ ప్రాజెక్టుకు సహాయం చేస్తానని గట్టిగా చెప్పలేదు. బొకారో ప్రాజెక్టు నిర్మాణానికై సహాయానికై భారత ప్రభుత్వం ఈవరకు చేసినఅభ్యర్థననుఉపసంహరించుకుంటూ ప్రధాని నెహ్రూ ప్రసిడెంట్ కెన్నడీకి వ్రాసిన లేఖను గూడా సుబ్రహ్మణ్యం ప్రస్తావించవచ్చు. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని గూర్చి యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వంలో వివాదాన్ని రేపడంగాని లేక యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వానికి అసౌకర్యాన్ని కల్గించడంగాని భారత ప్రభుత్వ అభిమతం కాదు కావునే తమ అభ్యర్థననుఉపసంహరించుకుంటున్నది.

యునైటెడ్ స్టేట్సు ఈ ప్రాజెక్టును చేపట్టకపోయిన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడానికి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మూడవ ప్రణాళికలో బొకారో ప్రాజెక్టుకై 25 వేల కోట్ల విదేశీ మారక ద్రవ్యం కేటాయించబడింది.

రాష్ట్రపతి 75వ జన్మదినోత్సవం

సేనాధిపతులనుంచి శుభాకాంక్ష సందేశాలు

న్యూఢిల్లీ, సెప్టెం 4

రేపు రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ 75వ జన్మదినోత్సవం రేపు ఉదయము 7.45 గంటలకు రాష్ట్రపతి తమ నివాసంనుండి అభినందనల అందుకుంటారు. ఉదయం 8 గంటలకు ఉపరాష్ట్రపతి ప్రధాని మంత్రులు, ఎం.పి.లు, ఇతర అధికార్లు రాష్ట్రపతిని కలుసుకుంటారు. 9-15 నిమిషాలకు మొగల్ గార్డెన్స్‌లో ప్రజల నుండి శుభాభినందనల అందుకుంటారు.

సాయంత్రము 5-30 గంటలకు రాష్ట్రపతి బాల్ కంటి భారీ సభ్యుల కలుసుకుంటారు. వారుఇచ్చే సాంస్కృతిక ప్రదర్శనను తిలకిస్తారు అతర్వాత భక్తిసంగీతం రవీంద్ర సంగీతం కార్యక్రమంలో పాల్గొంటారు.

రాష్ట్రపతి డాక్టరు ఎస్. రాధాకృష్ణన్ 75వ జన్మదినోత్సవ (సెప్టెంబరు 5) సందర్భములో మూడు సేనల సిబ్బంది ప్రధానాధికారులు ఈ క్రింది శుభాకాంక్ష సందేశాలను పంపారు: రాష్ట్రపతిభారతదేశపు సాయుధ బలాల సర్వసేనాధిపతి కూడాను-

భూసేనా సిబ్బంది ప్రధానాధికారి జనరల్ జె.ఎన్. చౌదరి:

"మీ జన్మదినోత్సవ సందర్భంలో భూసైన్యంలో అన్ని హోదాలలోని వారి తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలను అందచేయకోరుతున్నాను. మీరు ఆయురారోగ్యాలతో దీర్ఘకాలం వర్ధిల్లాలనీ, మీరు చేసే ప్రతి పనిలోను విజయం సమకూరాలని మా వ్రగాఢ వాంఛ".

నౌకాదళ సిబ్బంది ప్రధానాధికారి వైస్ ఎడ్మిరల్ బి. ఎస్. సోకుస్:

రాష్ట్రపతి, సర్వసేనాధిపతి అయిన మీకు, మీ జన్మదినోత్సవ సందర్భంలో, గౌరవ ప్రపత్తులతో శుభాకాంక్షలను, హృదయపూర్వక అభినందనలను నౌకాదళంలోని అన్ని హోదాలలోని వారి తరఫున నేను వినయపూర్వకంగా అందజేయకోరుతున్నాను.

"ముందుగూడా అనేక సంవత్సరాలు ఎక్కువ విలువైన మీ మార్గదర్శకత్వం దేశానికి లభించగలదని మేము హృదయపూర్వకముగా ఆశిస్తున్నాము. మీయెడల భక్తిశ్రద్ధలతో నడుచుకుంటామనీ, దేశానికి శ్రద్ధాభక్తులతో సేవచేస్తామని ఈ సందర్భంలో మీకు తిరిగి వాగ్దానం చేయకోరుతాము."

వైమానదళ సిబ్బంది ప్రధానాధికారి ఏర్ మార్షల్ ఏ.ఎం. ఇనీర్, డి.ఎఫ్.సి.:

"మీ జన్మదినోత్సవ శుభసమయంలో భారత విమాన దళంలోని అన్ని హోదాలలోని వారి తరఫున, నాతరఫున హృదయపూర్వక శుభాకాంక్షలను అందజేయగోరుతున్నాను. మన దేశ చరిత్రలో అతిక్లిష్టమైన ఈ సమయంలో మాకు ముందు అనేకసంవత్సరాలువిలువైనమీమార్గదర్శకత్వంలభించాలని మేము కోరుతున్నాము. అలాభగవంతుని ప్రార్థిస్తున్నాము. మీయెడల భక్తిశ్రద్ధలతో వుండగలమని ఈ సందర్భంలో మీకు రూఢిగా చెప్పకోరుతాను. మీకు భవిష్యత్తు సుఖప్రదముగా వుండాలని నా వాంఛ."

మాస్కోలో భారతీయ ప్రదర్శనంవల్ల 14 కోట్ల విలువగల ఆర్డర్లు

ఆ ప్రదర్శన నిర్వహణకు 85 లక్షల విదేశీ మారక ద్రవ్యం వ్యయమైనట్లు కూడా వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెం 4

రష్యా రాజధాని మాస్కోలో ఇటీవల నిర్వహించబడిన భారతీయ ప్రదర్శనవల్ల రష్యాలో భారతీయ వస్తు సామగ్రులకు గిరాకీ హెచ్చి 14కోట్ల వరకూ భారత వస్తువుల ఎగుమతికి ఆర్డర్లు పంపబడ్డాయని నేడు రాజ్యసభలో అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల మంత్రి శ్రీ మహాబాయిషా వెల్లడించారు.

ఈ భారతీయ ప్రదర్శనం నిర్వహణకై 85 లక్షల వరకూ విదేశీ మారక ద్రవ్యం వెచ్చించబడినట్లు కూడా ఆయన చెప్పారు.

మహారాష్ట్ర నుండి అరటి పండ్లు రష్యాకు, పర్షియన్ ఆలసంధి దేశాలకూ ఎగుమతి అవుతున్నాయనీ యీ ఎగుమతులే 10 వేల టన్నుల వరకూ ఉంటున్నాయనీ కూడా మంత్రి చెప్పారు.

బొంబాయిలో లూబ్రికెంట్స్ ప్లాంట్

7.1 కోట్ల వ్యయంతో ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెం 4

బొంబాయిలో ఏర్పాటు చేయబడే లూబ్రికెంట్స్ ప్లాంట్ నిర్మాణానికి నిర్వహణకుగాను ప్రభుత్వానికి ఎస్సో కంపెనీకి సమాన వాటాలుండగల ఒక కొత్త కంపెనీ స్థాపించబడగలదని నేడు లోకసభలో గనులు ఇంధనాల శాఖ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ తెలిపారు.

బొంబాయిలో ఏర్పాటయ్యే యీ లూబ్రికెంట్స్ ప్లాంట్ ఉత్పాదక శక్తి ఏడాదికి 145000టన్నులు ఈ ప్లాంట్ వ్యయం 7.1 కోట్లు అని అంచనా వేశారు.

జీవనరక్షా పతకాల బహూకరణ

హైద్రాబాద్, సెప్టెం 4

నాగార్జున సాగర్ డామ్ నెం.1 మెకానికల్ డివిజన్‌కు చెందిన శ్రీ ఇబ్రాహీమ్‌కు మొదటి తరగతి జీవనరక్షా పతకాన్నీ, శ్రీ కె.వి. మొహమ్మద్‌కు రెండవ తరగతి జీవనరక్షా పతకాన్నీ రాష్ట్రపతి బహూకరించారు. ఆనకట్ట సలంవద్ద మునిగుడు ద్వారా రాళ్ళు పగలగొట్టే సందర్భంలో, తమ ప్రాణాపాయాన్ని సైతం లెక్కచేయక ఒక కార్మికుని రక్షించినందుకు వీరికి ఈ పతకాలు బహూకరించబడినవి.

తిరిగి 14 న కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 4

నిన్నజరిగిన కేంద్ర పార్లమెంటరీ బోర్డులో రాజీనామాలిస్తున్న ఆర్గురు ముఖ్యమంత్రుల స్థానే ఆయా రాష్ట్రాల నాయకత్వానికి ఎవరెవరిని ప్రతిపాదించాలన్న అంశం చర్చకు రాలేదు. తిరిగి సెప్టెంబరు 14 న పార్లమెంటరీబోర్డు సమావేశం జరుగుతుంది సంస్థాగత వ్యవహారాలసంఘం ఆ మరునాడు సమావేశమౌతుంది.

పుదుచ్చేరినుండి పుదుచ్చేరి శాసనసభకు లోకసభకు జరిగే ఉపఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులను కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది: వారు: కె. శివప్రకాశన్ (లోకసభ), ఎన్. సేతురాం, చంద్రశేఖరన్ రెడ్డియార్ తిరువెంగడన్‌డు బాయిస్ (అసెంబ్లీ).

పంజాబ్ శాసనసభా కాంగ్రెసు పార్టీలోనికి 5 గురు స్వతంత్ర శాసనసభ్యుల్ని చేర్చుకోడానికికూడా కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు అనుమతించింది. వారు: రూలియరాం, కాంధరీ గెండు, హరికిషన్, లాల్ చంద్ ప్రార్థి, హుకుంసింగ్.

భారత దేశంలో లెబనాన్ రచయితల పర్యటన

న్యూఢిల్లీ, సెప్టెం 4

ఇద్దరు లెబనాన్ రచయితలుఫాదర్ జీన్ కొమాయిర్, శ్రీ సలాఅసిర్‌లు భారత సాంస్కృతిక సంబంధాలసమితి అతిథులుగా 1963 సెప్టెంబరు, అక్టోబరు నెలలలో దాదాపు నాల్గువారాల పాటు భారత దేశంలో పర్యటన జరుపుతారు.

వారు యీ నెల 6వ తేదీన బైరూట్ నుంచి న్యూఢిల్లీ చేరుకుంటారు.

వారు అలీఘర్, ఆగ్రా, లక్నో, బెనారస్, కలకత్తా, మద్రాసు, బెంగుళూరు, హైదరాబాదు, బొంబాయి, బొరంగాబాదు, జయపూర్ నగరాలు సందర్శిస్తారు. ఆ నగరాల్లోని ప్రముఖ రచయితలనూ; కళాకారులనూకలుసుకుంటారు.

ఢిల్లీలో వారు కేంద్ర శాస్త్రపరిశోధన, సాంస్కృతిక వ్యవహారాలశాఖా మంత్రి, ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్‌ను కలుసుకుంటారు.

మంత్రుల గడియారాలు!

న్యూఢిల్లీ, సెప్టెం 4

వర్తమాన సమావేశంలో రాజ్యసభ రెండవమారు మంత్రులెవరూ హాజరు గాలేని కారణాన పదినిముషాలు వాయిదా పడవలసి వచ్చింది.

డిప్యూటి చైర్‌మెన్ శ్రీమతి వాయిలెట్ ఆల్వా ఈ విధముగా జరుగగూడదని సభయొక్క గౌరవాన్ని మర్యాదను పరిపోషించాలని ప్రెజరీ బెంచీలందు ఒక్కరైనా మంత్రిఉండాలని అన్నారు. విద్యా శాస్త్రీయ పరిశోధనా శాఖ మంత్రి హుమాయూన్ కబీర్ తాము ఆలస్యముగా వచ్చినందుకు సభాధ్యక్షునికి క్షమాపణ చెప్పుకున్నారు. తమ గడియారం మరియు రాజ్యసభ గడియారము చూపే టయిములో స్వల్ప భేదం ఉన్నందువల్ల ఈ విధముగా జరిగిందనగా డిప్యూటిచైర్‌మెన్ ఇకముందు ఇట్లా జరుగగూడదన్నారు.

శాస్త్రీయ పరిశోధన శాఖ మంత్రి గడియారం గూడా సరైన టైము చూపకపోవడం ఆశ్చర్యకరమని భూపేశ్‌గుప్త అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం

న్యూఢిల్లీ, సెప్టెం 4

ఈనెల 7వ తేదీన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం సమావేశమైనప్పుడు గత అక్టోబర్‌లో నేఫాలో భారత సైనిక పరాజయాలపై అందచేయబడిన రిపోర్టు గూర్చి చర్చిస్తుంది. ఈ కార్యవర్గం ఇంకాచైనా-పాకిస్తాన్ విమాన ఒప్పందం, నిర్బంధ డిపాజిట్ల స్కీములోని కొన్ని నిబంధనల సవరణ, అస్సాంలో పాకిస్తానీలు ప్రవేశిస్తుండటాన్ని చర్చిస్తుంది.

జైనుఖ్‌లాల్ హతి

న్యూఢిల్లీ, సెప్టెం 4

సప్లయి మరియు సాంకేతికాభివృద్ధి శాఖ మంత్రి జైనుఖ్ లాల్ హతి కాత్కాలికముగా కార్మిక ఉద్యోగ కల్పన స్టేట్ మంత్రి బాధ్యతల అదనముగా నిర్వహిస్తారు.

కాశ్మీర్ భూకంపం

79 శవాలు వెలికి తీయబడిన వైనం

శ్రీనగర్, సెప్టెం 4

బర్గామ్‌తహసిల్‌లో భూకంపానికి గురైన ప్రాంతములందు ఇప్పటివరకు 79 శవాలు బయల్పడినవని కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్‌మహ్మద్ నేడు కాశ్మీర్ అసెంబ్లీలో తెలిపారు.

ఈ తహసిల్‌లోని 60 గ్రామాలలో భూకంపంవల్ల 2 వేల ఇండ్లు కూలిపోయాయి.

ఒరిస్సా నాయకత్వం

బీరేన్‌మిత్ర ఎన్నికయ్యే అవకాశం

భువనేశ్వర్, సెప్టెం 4

తమ రాజీనామావల్ల ఒరిస్సాలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి పోటి జరుగబోదని ప్రస్తుత డిప్యూటి లీడర్ బీరేన్‌మిత్ర పార్టీ నాయకునిగా ఎన్నుకోబడటం భయమని ఒరిస్సా ముఖ్యమంత్రి బి. పట్నాయక్ తెలిపారు.

డీసెల్ రైలింజన్లు, ఎలక్ట్రిక్ రైలింజన్ల ఉత్పత్తి

వారణాసిలో డీసెల్ రైలింజన్ల కర్మాగార స్థాపనకు చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

రైల్వేశాఖ ఉపమంత్రి, శ్రీ మాన వాజీఖాన్ లోకసభలో శ్రీ పి. సి. బారువా అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఒక ప్రకటనచేస్తూ క్రింది వివరాలు తెలియజేశారు.

రైల్వే మంత్రిత్వశాఖ ఆధ్వర్యం క్రింద పబ్లిక్ రంగంలో డీసెల్ రైలింజనులు ఉత్పత్తి చేయాలని 1960 లో ప్రభుత్వం చేసిన నిర్ణయం ప్రకారం, వారణాసిలో డీసెల్ రైలింజన్ల కర్మాగారం స్థాపనకు చర్యలు తీసుకోబడ్డాయి. ఇందుకయ్యే రు. 19.57 కోట్ల అంచనా వ్యయం మంజూరు చేయబడింది. అమెరికాలో ఆల్కో ప్రాడక్ట్సు అనే ప్రముఖ డీసెల్ రైలింజన్ల సంస్థతో సాంకేతిక సహకార ఒప్పందం 1962 లో కుదుర్చుకోబడింది.

ఫ్యాక్టరీ, వసతివాడల నిర్మాణం సాగుతోంది. 1963 జూన్ అఖరు నాటికి 27 శాతం పని పూర్తయింది. 1965 వ సంవత్సరం ఆఖరుకు యీ పని పూర్తవుతుందని అంచనా.

ఈ కర్మాగారం మొదట్లో సాలుకు 150 బ్రాడ్ గేజ్ ఎలక్ట్రిక్ రైలింజనులు ఉత్పత్తి చేసేందుకు ఏర్పాట్లు సాగుతున్నాయి. ఏడాదికి 250 రైలింజనులు ఉత్పత్తి చేసేందుకు వీలుగా యీ కర్మాగారాన్ని విస్తృత పరచవచ్చును.

ఈ కర్మాగారంలో సాలుసరి ఉత్పత్తి 1965-66 నాటికి 57 రైలింజన్లూ, 1966-67 నాటికి 108 రైలింజన్లూ, 1967 మార్చినాటికి 150 రైలింజనులూ వుండగలదని అంచనా.

ఆవిరి రైలింజనులకు తోడు ఎలక్ట్రిక్ రైలింజన్ల ఉత్పత్తికి కూడా, చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారంలో ఏర్పాట్లు చేయాలని 1958 లో నిర్ణయించబడింది. వీటి తయారికి అవసరమయ్యే విద్యుచ్ఛాదన సామగ్రిని భూపాలులోని భారీ విద్యుత్పరికరాల సంస్థ సరఫరా చేస్తుంది. చిత్తరంజన్ రైలింజన్ల కర్మాగారంలో యిప్పుడు నెలకు ఒకటి చొప్పున ఎలక్ట్రిక్ రైలింజనులు ఉత్పత్తి అవుతున్నాయి. 1965 మార్చి-నెలకు ఆరేసి రైలింజన్లను ఉత్పత్తి చేయడానికి వీలుగా యీ కర్మాగారం ఉత్పత్తి శక్తిని పెంపొందిస్తున్నారు.

లావోస్‌లో కాందిశీకుల విమానముకూలి 15 గురి మృతి

వియంటైన్, సెప్టెం 4

కమ్యూనిస్టు అధీన ప్రాంతంనుండి కాందిశీకులను ప్రభుత్వ ప్రాంతానికి చేరవేస్తున్న ఒక విమానము నిన్న వియంటైన్ సమీపాన కూలి పోగా 15గురు చనిపోయినట్లు తెలుస్తున్నది. వీరిలో 6 గురు బాలురున్నారు.

భారతదేశంలో కేన్సర్ వ్యాధి

న్యూఢిల్లీ, సెప్టెం 4

మనదేశంలో శ్వాసకోశముల కేన్సర్ వ్యాధి పెరుగుతున్నదని 1950 నుండి 1959 వరకు సేకరించిన వివరాలవల్ల స్పష్టమవుతున్నదని కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలానయ్యర్ నేడు రాజ్యసభ ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

రైలుబండి పట్టాలుతప్పి 9 మందికి గాయాలు

కాతిహార్, సెప్టెం 4

మహేశ్‌కుంట్ పాసాహాస్టేషన్‌ల మధ్య ప్రయాగ ఫాస్టుప్యాసెంజరు ట్రయిను పట్టాలు తప్పడంవల్ల తొమ్మిదిమంది ప్రయాణికులు గాయపడినారు. అధిక వర్షాలవల్ల ప్రమాదము జరిగిన స్థలంలో రైలు దారి దెబ్బతిని ఉందెనని అందువల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తున్నది.

విషాహారంవల్ల 8 మంది మృతి

మరో 140 మందికి అనారోగ్యం

శ్రీనగర్, సెప్టెం 4

విషాహారం తిన్నందువల్ల 8 మంది చనిపోవడం 140 మంది వరకూ అనారోగ్యానికి గురికావడం సంభవించినట్లు ఇక్కడ అనుమానించబడింది.

పశ్చిమ కాశ్మీరులో సోపోర్ అనుచోటికి మైలు దూరానగల నవపోరా గ్రామంలో మొన్న ఈ సంఘటన జరిగింది.

చైనా ఆక్షేపణకు ఖండన

బారాహుటి మొదటినుండి భారత భూభాగమే

న్యూఢిల్లీ, సెప్టెం 4

ఇండియా చైనా సరిహద్దు మధ్య విభాగంలోని బారాహుటి ప్రాంతము మన భారతసైన్యాలు చొచ్చుకొని వచ్చాయని గత నెల 29న చైనా ప్రభుత్వం పంపిన ఆక్షేపణ లేఖకు భారత ప్రభుత్వం సమాధానం పంపినటుల తెలుస్తున్నది.

చైనీయులు పుకారు అని పిలవే బారాహుటి వారి భూభాగంకాదని భారత ప్రభుత్వం పంపిన సమాధానంలో ఖండించబడింది.

యు.ఎస్.నుండి మొక్కజొన్నదిగుమతి

న్యూఢిల్లీ, సెప్టెం 4

రు. 8.7 కోట్ల విలువచేసే మొక్కజొన్నను పి.ఎల్. 480 ఒప్పందం క్రింద దిగుమతి చేసుకోవడానికి భారత ప్రభుత్వం యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వముతో నేడు ఒప్పందాన్ని చేసుకున్నది. ఈ ఒప్పందం పై ఆర్థిక మంత్రాంగ అదనపు కార్యదర్శి పి. గోవిందన్ నాయర్ ఢిల్లీలోని యు.ఎస్. రాయబారి చస్టర్ బౌల్స్‌కు సంతకము చేశారు. ఈ ఒప్పందం క్రింద దాదాపు 110 వేల టన్నుల మొక్కజొన్న దిగుమతి చేసుకోబడుతుంది. బెల్స్‌పైల్ తదితర పరిశ్రమలకు అవసరమైన పిండిని తయారు చేయడానికి ఈమొక్కజొన్న వాడబడుతుంది.

విదేశాల విద్యాభ్యాసానికి స్కాలరు షిప్పులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

విదేశాలలో ఉన్నత విద్యాభ్యాసానికిగాను 1962-63 లో భారతదేశానికి చెందిన ముగ్గురు మెట్యూల్టు కులాల విద్యార్థులకు, నలుగురు వెనుకబడిన తరగతుల విద్యార్థులకు స్కాలరు షిప్పులు యివ్వడం జరిగిందని కేంద్ర విద్యా మంత్రిణి డాక్టరు శ్రీమతి సౌందరం రామచంద్రన్ యీవాళ లోకసభలో డాక్టరు ఐ. శ్రీనివాసన్ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

అధ్యాపకులకు జాతీయ బహుమతులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

అధ్యాపకులు సమాజానికి చేసిన ప్రశంసనీయ సేవకు పరిగణనగా జాతీయ బహుమతుల బహూకరణకు ఎంచుకున్న 85 మంది అధ్యాపకుల పేర్లను భారత ప్రభుత్వం ప్రకటించింది. ఆ 85 మంది లో 45 గురు ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులు, మిగిలిన 40 మంది సెకండరీ పాఠశాలల అధ్యాపకులు. అన్ని రాష్ట్రాలు యూనియను ప్రాంతాలలోని పాఠశాలలనుంచి దారిని ఎంచుకోడం జరిగింది. ఒక్కొక్కరికి ఒక ప్రశంసాపత్రం, 500 రూపాయల నగదు బహూకరించబడతాయి. కొంతకాలం తర్వాత న్యూఢిల్లీలో ఒక ప్రత్యేక సన్మాన సభను ఏర్పాటుచేసి వారికి బహుమతులను ప్రదానం చేస్తారు.

అధ్యాపకుల గౌరవ మర్యాదలను పెంపొందించి, అధ్యాపక వృత్తి రీత్యా సమాజానికి ప్రశంసనీయ సేవచేసిన వారిని సత్కరించడానికి అధ్యాపకుల జాతీయ బహుమతుల పథకాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ 1958 నుంచి అమలుపరుస్తోంది. అధ్యాపక వృత్తిలో 20 సంవత్సరాల సర్వీసు వున్నవారే అందుకు అర్హులు. 1958-59 నుంచి 1962-63 వరకూ 184 మంది ప్రాథమిక పాఠశాలల అధ్యాపకులు, 160

(చివరి పేజీ చూడుడు)

ప్రత్యేకంగా ఉపాధ్యాయ దినోత్సవానికే సంబంధించివుంటుంది. ఈ వార్తా వాహినిలో యితర అంశాలకుతోడు ఉపరాష్ట్రపతి డాక్టరుజాకిర్ హుస్సేన్ సందేశం గూడా చేర్చబడుతుంది.

ఆకాశవాణి ప్రత్యేక ప్రసారాలు

న్యూఢిల్లీ, సెప్టెం 4

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భములో ఆకాశవాణి ఢిల్లీ కేంద్రము, రేపు సాయంత్రం 7.45 గంటలకు "రాష్ట్రనిర్మాణ్ ఔర్ అధ్యాపక్" అన్న అంశంపై శ్రీ కె.జి. సయదీన్ హిందీ ప్రసంగాన్ని ప్రసారం చేస్తుంది. అటుతర్వాత రాత్రి 8-30 గంటలకు ప్రసారం చేయబడేవార్తావాహిని

4వ సంయుక్త వారం!

దీపక్: హైదరాబాద్, అంజలి: సికిందరాబాద్ మరియు ఆంధ్రలోని ముఖ్య కేంద్రాలలో చూడండి!

మతిచలించిన యువకునికి మనశ్శాంతి, ఆతనితో మధుర స్మృతులను రేకెత్తించి చైతన్యాన్ని కలిగించిన ఒక అసమాన యువతి అపూర్వ త్యాగం యీ చిత్రంలో హృదయానికి హత్తుకునే విధంగా చిత్రించబడింది.

కా: వాగేశ్వరరావు, వృద్ధకుమారి, వాసంతి, పద్మడి, పద్మనాభం, సూర్యకాంతం.

అనాదరక్షకర్ పిక్చర్స్ పునరన్న సమర్పణ

కథ: ఎలి సుబ్బారావు దర్శకత్వం: కె. త్రయ్యంబకం

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

శ్రీనివాస్ - వరంగల్. అశోక్ - నిజామాబాద్

త్వరపడండి! త్వరపడండి!!

గొప్ప తగ్గింపు అమ్మకం

10 శాతం నుండి 30 శాతం వరకు

ఈనెల 15 వ తేదీ వరకు మాత్రమే

బెనారస్, కంచి, బెంగుళూరు, ధర్మవరం పట్టుచీరలు, గద్వాల, వరంగల్, సేలం, మధుర, కోయంబత్తూరు మొదలగు అన్నివిధముల చేనేత చీరలపై

బెజుగం వెంకయ్య

(B. VENKIAH)

రాష్ట్రపతి రోడ్ - సికింద్రాబాద్ ఫోన్: 72848

నార్కట్ పల్లిని మొదటిస్థాయి బ్లాకుగా మార్చాలి

[గోలకొండ పత్రిక విలేఖరి]

నల్లగొండ, సెప్టెంబరు 4

నల్లగొండజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం గత నెల 28 తేదీన నాగార్జున సాగరులో జరిగినది. సమావేశానికి జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ జి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు. నార్కట్ పల్లి ప్రీఎక్సటెన్షన్ బ్లాకును మొదటి స్థాయిబ్లాకుగా మార్చటానికి ఒక తీర్మానంచేసి ప్రభుత్వానికి సిఫారసు చేయబడినది.

ఈసమావేశములో నాగార్జునసాగరు స్పెషల్ ఆఫీసరు శ్రీ జాఫర్ అలీ ప్రసంగిస్తూ 1966వ సంవత్సరం జూన్ మాసమువరకు డాం పూర్తి అయ్యి నీరును వదలే అవకాశము కలదనే అభిప్రాయాన్ని వ్యక్తము చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి మొత్తము సుమారు 140కోట్ల రూపాయల వ్యయము అంచనా అయి ఉన్నది. ఇంతవరకు 60 కోట్ల రూపాయలు వ్యయ పరచబడినవని తెలియ చేశారు.

ప్రాజెక్టుమంచి ప్రథమముగా వదలే నీరుద్వారా సుమారు 20 లక్షల ఎకరాల భూమి సాగులోకి రాగల సూచనలు కలవన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ మూడు సంవత్సరాల కాలంలో నల్లగొండజిల్లాకు ఆయన చేసిన సేవలను పలువురుసభ్యులు ప్రశంసించారు. పరిషత్ సభ్యులు శ్రీ కె. వెంకటరాంరావు, శ్రీకృష్ణారెడ్డి కూడా ప్రసంగించారు.

బషీర్‌బాగ్ బి. ఎడ్ ట్రైనింగ్‌కాలేజీ ఎన్నికలు

హైదరాబాద్, సెప్టెం 4

1968-64 సంవత్సరానికి బషీర్ బాగ్‌లోని ప్రభుత్వ బి.ఎడ్. ట్రైనింగు కాలేజీ అభ్యర్థుల సంఘానికి ఈ క్రిందివారు ఎన్నికైనారు:

ప్రిన్సిపాల్ శ్రీమతి టి. యమ్. గజదానీ అధ్యక్షులు; బి. రాజారెడ్డి (ఉపాధ్యక్షుడు; బి. రామనాథము [ప్రధానకార్యదర్శి]; సి. భూమయ్య (సహాయ కార్యదర్శి); కె. జార్జి (కోశాధికారి).

లాహోర్ సివిల్ మిలిటరీ గెజెట్ పత్రిక మూసివేత

రావల్పిండి, సెప్టెం 4

"సివిల్ అండ్ మిలిటరీ గెజెట్ ఆఫ్ లాహోరు" నేటి నుండి మూసివేయబడింది. ఈ పత్రిక మూసివేతను గురించి నిర్ణయాన్ని గతరాత్రి మేనేజిమెంటు వారు ప్రకటించారు.

ఈ పత్రిక 94 సంవత్సరాలుగా నడిచింది. ఫలానా కారణం వల్ల పత్రికను మూస్తున్నామని మేనేజిమెంటు వారు చెప్పలేదుగాని పత్రిక నష్టము మీద నడుస్తున్నందున మూసివేశారని అనుకుంటున్నారు.

ఈ పత్రిక మూసివేసి నందువల్ల 200 మంది నిరుద్యోగులయ్యారు. వారిలో 50మంది పత్రికా రచయితలు ఉన్నారు. ఒకప్పుడు ఈ పత్రికలో రడ్‌యార్డు కిప్లింగ్, సర్ విన్‌స్టన్ చర్చిల్ కూడా పనిచేశారు.

మద్రాసులో యు.ఎస్.ఐ.ఎస్. కొత్త ఆడియో - విజుయల్ ఆఫీసర్

మద్రాసు, సెప్టెం 4

మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయంలో ఆడియో - విజుయల్ ఆఫీసరుగా జేమ్సు డబ్ల్యు. బేకర్ వచ్చారు. ఈయన వర్జీనియా రాష్ట్రంలో 12 సంవత్సరాల నుండి పత్రికా రచయితగా ఉన్నారు. గత మే నెలలోనే అమెరికా సమాచార సంస్థ (యు.ఎస్.ఐ.ఎ.) లో చేరారు. ఇదే విదేశాలలో ఆయన తొలి ఉద్యోగము.

బేకర్ 1951 లో విలియమ్స్‌బర్గు (వర్జీనియా) కాలేజి నుంచి ప్రభుత్వ నిర్వహణ శాస్త్రం బి. ఏ. డిగ్రీ తీసుకొన్నారు. రెండవ ప్రపంచ యుద్ధకాలంలో రెండేళ్లపాటు అమెరికా నౌకాదళంలో పనిచేశారు.

నెర్విటాల్

నరముల బలహీనతకునూ, రక్తపోటుకున్నూ రామబాణము అనుభవయుక్తముగా చేయబడినది. 8 ఔన్సుల సీసా రు. 5-75 పోస్టేజి రు. 1-75

ఇండియన్ మెడిసిన్ హౌస్

విజయవాడ-2

శోభకృత్ సం॥ భాద్రపద బు॥ విదియ
రా 7-48 ఉ భా రా 1-48
ప వ 12-39 మొ: 2-7 వరకు
(శాలివాహన శకము: 14-6-1885)
5-9-1968 గురువారము

"బ్రాహ్మణివి యోగి నివి పర భర్య వబల భర్త పోషిషుఁ డేను నృపాలసుతుఁడవినుము గృహమేధి నా చార ఘనుఁడ నిట్టి నేనునీవు రమించుట నిందఁదేద."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

5 సెప్టెంబరు 1968
గురువారము

దాదాభాయి నౌరోజి

—(o)—

భారత ప్రభుత్వము దాదాభాయి నౌరోజి స్మారకార్థము ఆయన చిత్రపటాంకితమైన తపాల బిళ్ళను ఆయన జన్మదినోత్సవ సందర్భమున నిన్న జారీచేసినారు. భారతమహాపురుషుల సంస్మరణ చిహ్నముగా తపాల బిళ్ళలను జారీచేయుమంచి పద్ధతిని మన ప్రభుత్వము అనుసరించుచున్నది. ఇప్పటి వరకు బాల గంగాధర తిలక్, రవీంద్రనాథ్ టాగోరు, మోక్షగుండం విశ్వేశ్వరయ్య మొదలయిన మహనీయుల స్మారకార్థము ప్రత్యేక తపాల బిళ్ళలను విడుదల చేయుట జరిగినది ఆధునిక యుగానికి చెందిన మహనీయులతో పాటు పూర్వ యుగానికి చెందిన మహనీయులను గూడ యీ విధముగా సంస్మరించుట జరుగుచున్నది. త్యాగరాజు ప్రభృతులు యిందుకు ఉదాహరణము. వివిధ రంగాలలో అగ్రగణ్యులై, దేశాభివృద్ధికి తోడ్పడిన మహా పురుషులను సంస్మరించుట సముచితమైన సత్సాంప్రదాయము. ఆమహాపురుషుల సంస్మరణ వారి జీవిత పథమును జ్ఞప్తికి దెచ్చి ఆదారిలో నడుచుటకు ప్రజలను ప్రబోధించును. అందుచేత జాతి పురోగమనానికి మార్గదర్శకులను ప్రతి సంవత్సరము సంస్మరించుట ఒక పవిత్రమయిన కర్తవ్యము.

నవ భారత నిర్మాతలలో దాదాభాయి నౌరోజికి ప్రత్యేకమయిన విశిష్టమయిన స్థానము కలదు. దాదాభాయి నౌరోజి బీద కుటుంబములో జన్మించి, అభివృద్ధికి ప్రతిబంధకాలైన వ్యతిరేక శక్తులను విజయవంతముగా యెదుర్కొని అత్యున్నత స్థానములను స్వయం కృషి ఫలితముగా అలంకరించి, దేశీయుల ఆదరాభిమానాలను చూరగొనినారు. దాదాభాయి నౌరోజి జీవనము త్యాగ సంశోభితము. విదేశీయుల పరిపాలన ఫలితముగా రాజకీయముగా నిద్రాస్థితిలో నుండి, ఆర్థికముగా చితికిపోయి, సాంఘికముగా వెనుకబడిన భారతసమాజము దీనస్థితి దాదాభాయి నౌరోజి హృదయమును ద్రవింపజేసినది. భారతీయులను మేలుకొలిపి, ఆర్థికముగా, సాంఘికముగా వారి పురోగమనానికి కృషిచేయ నిశ్చయించి, దాదాభాయి నౌరోజి భారత రాజకీయరంగమున ప్రవేశించి, జాతీయ కాంగ్రెసుకు పితామహుడుగా ప్రఖ్యాతి గాంచినారు. నవభారత నిర్మాణమునకు కృషిచేసిన తొలి వైతాళికులలో దాదాభాయి నౌరోజిది ప్రత్యేకస్థానము; భారతజాతీయ కాంగ్రెస్ నిర్మాతలలో నౌరోజిది ప్రథమస్థానము.

దాదాభాయి నౌరోజీ రాజకీయరంగమున ప్రవేశించినప్పటి పరిస్థితినిజ్ఞప్తికి దెచ్చుకొనినప్పుడు సమస్త భారతీయుల జాతీయ మనోరథాలకు, ఆదర్శాలకు ప్రతినిధ్యము వహించు వేదిక యొకటి ఆనాటివరకు లేకుండెనని మనము గుర్తించవలసియుండును. రాజా రామ్ మోహన్ రాయ్, దయానంద సరస్వతి ప్రభృతులు భారత జాతిని మేలుకొలుపుటకు కొన్ని ప్రయత్నాలు చేసినప్పటికిని, ఆ ప్రయత్నాలను సువ్యవస్థితము గావించిన గౌరవము దాదాభాయి నౌరోజీకే చెందుచున్నది. నవభారత చరిత్రను కొన్ని యుగాలుగా విభజించిన చో అందు నాలుగుయుగాలు మనకు స్పష్టముగా కనుపించుచున్నవి. దాదాభాయి యుగము, తిలక్ యుగము, గాంధీ యుగము, నెహ్రూయుగము అను నాలుగు అధ్యాయాలుగా నవ భారత చరిత్రను మనము విభజించవచ్చును. స్వతంత్ర భారత నిర్మాతలలో ప్రప్రథములైన దాదాభాయి నౌరోజి జీవితము భారత ప్రజలందరికిని, మార్గ దర్శకమైయున్నది. విశేషించి ముఖ్యత్వాలు, అధికార వ్యామోహము, అవినీతి, అంతఃకలహాలు మొదలయిన దుష్టశక్తులు తలయెత్తి విజృంభించుచున్న యీ రోజులలో దాదాభాయి నౌరోజీ స్మరణ భారతీయులకు కర్తవ్య పాలనము చేయవలెనని ప్రబోధించుచున్నది.

స్వర్గీయ అల్లూరి సత్యనారాయణ రాజు గారు

అల్లూరి సత్యనారాయణ రాజు గారు చిరకాలమునుండి వ్యాధిపీడితులై యుండి, మొన్న పగలు పరలోకగతులైనారను వార్త ఆంధ్ర దేశీయులకు, భారత రాజకీయ నాయకులకు అత్యంతవిచారము కలిగించినది. ఆంధ్ర నాయకులలో ప్రముఖులయిన అల్లూరి సత్యనారాయణ రాజు గారు దేశ సేవలో అరితేరిన యోధులు. నూనూగు మీసాల నూతన యౌవ్వనముననే వారు రాజకీయాలలో ప్రవేశించి, లాఠీ దెబ్బలకుగురియై, సత్యాగ్రహోద్యమాలలో పాల్గొని, చెరసాలలకు వెళ్ళి అనేక కష్ట నష్టాలను అనుభవించి యుండిరి. భారత దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తరువాత ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగాను, భారత జాతీయ కాంగ్రెసు కార్యదర్శిగాను, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులుగాను వారుగావించిన కృషి ప్రశంసనీయమైనది. ఆంధ్రప్రదేశ్ రాజకీయ జీవితమును యిటీవల రూపొందించిన నాయకులలో అల్లూరి సత్యనారాయణరాజు గారికి ప్రత్యేక స్థానము ఉన్నది.

అల్లూరి సత్యనారాయణ రాజుగారు మంచి వక్త. పార్లమెంటేరియన్; ఇంగ్లీషు, హిందీ, తెలుగు భాషలలో గట్టి పరిచయము కలిగిన సాహితీపరులు; రచయితలు; రాహుల్ సాంకృత్యాయన్ గారి గ్రంథములు సత్యనారాయణ రాజు గారు మంచి శైలిలో ఆంధ్రీకరించినారు. గంటల తరబడి సంభాషించినప్పటికిని విసుగు కలిగించని ప్రసంగ చతురులు సత్యనారాయణరాజుగారు ఇన్నిటికి తోడుగా వారు మంచి వ్యవస్థాపకులు; పరిపాలనాదక్షులు. ఏబది సంవత్సరాలైన నిండక ముందే, బహుముఖ ప్రజ్ఞాశాలియైన అల్లూరి సత్యనారాయణ రాజు గారు పరలోకగతులగుట మిక్కిలి దురదృష్టకరమైన సంగతి; వారి అస్తమయము దేశానికి తీరని లోటు.

వారికుటుంబానికి మాసానుభూతిని తెలుపుచున్నాము. భగవంతుడు వారి ఆత్మకు శాంతిని ప్రసాదించవలెనని మా ప్రార్థన.

అధ్యాపక దినోత్సవ ప్రత్యేక వ్యాసం:

గురువుల పట్ల మన కర్తవ్యం

[డాక్టర్ శ్రీమతి టి.ఎన్. సౌందరమ్ రామచంద్రన్]
(కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి)

1968 సెప్టెంబరు 5 వ తేదీన దేశవ్యాప్తముగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహింపబడుతుంది. సరిగ్గా ఆరోజే మన రాష్ట్రపతి డాక్టరు సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం కూడా కావడం ఒక పెద్ద విశేషం. మనలను ఇంతవాళ్ళను చేసినందుకు జీవితాంతం ఋణపడి ఉన్న మన గురువులపట్ల మన గౌరవం తెలియచేసుకొందాం. ఉపాధ్యాయుల పట్ల అభిమానం, గౌరవము వ్యక్తంచెయ్యడంద్వారానూ, ఉపాధ్యాయ సంక్షేమ నిధికి ఉదారంగా విరాళాలు ఇవ్వడంద్వారా ఉపాధ్యాయులపట్ల మనకు గల విధ్యుక్తధర్మం నిర్వర్తించాలి.

ఒక్క భారతదేశములోనే కాదు ప్రపంచములో అన్ని దేశాలలోనూ ఆనాదినుంచీ ఉపాధ్యాయుని ఎంతో గౌరవించడము జరిగింది. ముద్రణాయంత్రాలు రాకపూర్వం చదువుకోవడానికి పుస్తకాలు పంపిణీ అవుతున్న నూతన శకం ప్రారంభం కావడానికి ముందు గురువును ఆ జాతి శాలూకు మహామేధావిగా పరిగణించడము జరిగింది. మాతాపితా గురుర్ దేవో- అన్నది పెద్దల వాక్కు. దేవునికంటె ముందు స్థానం గురువుది. గురుశిష్య సంబంధం ఆనాడు అంత సన్నిహితంగా అంత ఉదాత్తంగా ఉండేది. పూర్వం గురువు తన శిష్యులకు మార్గదర్శకుడు కావడమే కాదు ఆ దేశాన్ని పాలిస్తున్న రాజుకు సరియైన సలహా ఇవ్వడం ద్వారా, మంత్రి మండళ్లకు మార్గదర్శకుడు కావడం ద్వారా ఆ జాతి లక్ష్యసాధనకు తోడ్పడేవాడు. ఆయన శిష్యులు భౌతికంగానూ, ఆధ్యాత్మికముగానూ, విద్యాధ్యయనంలో అయితేనేమి శీలం పెంపొందించుకొవడంలో అయితేనేమి గురువువద్ద నుంచి అన్ని విషయాలు నేర్చుకొనేవారు,

ఈనాడు ఆ పరిస్థితి మారింది. గురువు విషయంలో లేదా ఆయన శిష్యులవిషయంలో పూర్వపు ప్రమాణాలకు ఈనాడు విలువలేదు. సామూహిక విద్యాభివృద్ధి, ప్రజాస్వామ్య దేశంలో విద్యాధ్యయనం ప్రతిపౌరుని జన్మహక్కుగా అంగీకరించడమూ ఇందుకు ప్రధాన కారణాలు. మానవ జాతి చరిత్రలో ఈ మార్పు ఒక గొప్పసంఘటనే. కాని దీని మూలముగా ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్య అత్యధికంగా పెరిగింది, అందువల్ల గురుశిష్యసంబంధం క్రమముగా సన్నగిల్లింది. తన విద్యార్థుల పట్ల గురువుకు పూర్వం వుండే సన్నిహిత సంబంధం అపేక్ష, మరొకవంక విద్యార్థులకు తమ గురువు పట్ల పూర్వం వుండే అభిమానం, గౌరవం క్రమంగా తగ్గిపోతున్నాయి. వాస్తవానికి ఈ గురుశిష్య సంబంధము విద్యావ్యాప్తి మూలముగా సన్నగిల్లి పోనవసరము లేదు. విద్యార్థుల సంఖ్య పెరిగినప్పటికీ పూర్వపు గురుశిష్య సంబంధము మళ్ళీ నెలకొనేలాచేస్తే ప్రజాస్వామ్యం సామూహిక విద్యవల్ల మరింత ప్రయోజనం చేకూరుతుంది.

పూర్వపు ఈ గురుశిష్య సంబంధాన్ని పునరుజ్జీవనంచేస్తేనే గాని సరియైన విద్యాబోధనకు, విద్యార్థులు సచ్ఛీల సంపన్నులు కావడానికి అవకాశము వుండదని ప్రజలు ఇటీవల బాగా గుర్తించడం ఎంతో ముదావహం. ఐతే ఇది విద్యార్థుల తలిదండ్రులు ఉపాధ్యాయుని ప్రేమించి గౌరవించినప్పుడు మాత్రమే సమాజం తనంతట తానుగా ఉపాధ్యాయునకు ఉన్నత స్థానం కల్పించినప్పుడు మాత్రమే కార్యరూపం దాలుస్తుంది. ఇక ఉపాధ్యాయులు నిరంతరజ్ఞానసముపార్జనచే తమ జీవితం అంకితంచేసుకొని విద్యార్థుల సంక్షేమంపట్ల అత్యంత ఆసక్తి కన్పరచవలసి ఉన్నది. తత్ఫలితముగా విద్యార్థులేకాదు, వారి తలిదండ్రులు వారేకాదు ఆ సమాజం యావత్తు ఉపాధ్యాయునిపట్ల అభిమానం గౌరవము వ్యక్తం చేస్తారు. ఈవాఛ్యతలను ఇటు ఉపాధ్యాయులు మరొకవంక సంఘం గుర్తిస్తున్నది.

సమాజంలో ఉపాధ్యాయుని హోదా పెంపొందింపచెయ్యాలంటే వారికి కనీస ప్రామాణిక జీవనస్థాయి కల్పించేందుకు కృషిచెయ్యడం అత్యవసరం. విద్యాంసులు దారిద్ర్యం అనుభవించాలని ఎక్కడా లేదు. పూర్వకాలంలో గురువులకు కావలసినదంతా సమాజమే సమకూర్చి పెట్టేది. 20 వ శతాబ్దంలో కూడా విద్యార్థుల తలిదండ్రులు ఉపాధ్యాయుల సంక్షేమం తమ పవిత్రధర్మంగా-విధిగా, భావించవలసి ఉన్నది. ఉపాధ్యాయుల హోదా-సంఘంలో వారి గౌరవము కేవలం వారి జీతాలనుబట్టి వుండదనే విషయము గుర్తుంచుకోవాలి. విద్యార్థుల తలిదండ్రుల ఉపాధ్యాయుని అభిమానించి గౌరవించవలసి ఉన్నది. వుపాధ్యాయులు తమ విధ్యుక్తధర్మాన్ని నిజాయితీతో నిర్వర్తిస్తూ విద్యార్థుల సంక్షేమంపట్ల హృదయపూర్వకమైన ఆసక్తి కన్పరచవలసి వున్నది.

ఇద్దరు ప్రముఖఉపాధ్యాయులను- డాక్టరు రాధాకృష్ణన్, డాక్టరు జకీర్ హుస్సేన్ ఈ ఇద్దరిని భారత రాష్ట్రపతిగా, ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవడం నిజంగా మన అదృష్టం. కాని ఇది చాలదు. సంఘంలో ప్రతి ఉపాధ్యాయుడూ తాను పదిమందిచే గౌరవింపబడుతున్నానని అభివృద్ధి చెందుతున్న జాతి గమ్యాన్ని-లక్ష్యాన్ని రూపుదిద్దడంలో తాను ప్రధాన పాత్ర వహించవలసి వున్నదనీ భావించేలా చెయ్యవలసి వున్నది. ఇటువంటి భావం కలుగచేయడానికే ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించబడుతోంది. రాష్ట్రపతి జన్మదినం కూడా ఈరోజే కావడంతో ఈ దినోత్సవానికి మరింత ప్రాచిత్యం అబ్బింది. ఈ రోజున విద్యార్థుల తలిదండ్రులు, సమాజంలో ప్రతిటక్కరూ వుపాధ్యాయులను అభిమానించి గౌరవించడం తమ విధి అనే విషయం గుర్తుకు తెచ్చుకోవాలి. భవిష్యత్సాంఘిక వ్యవస్థా నిర్మాణములో అత్యంత ప్రముఖ పాత్ర వహిస్తున్న వుపాధ్యాయులపట్ల తమ గౌరవము వ్యక్తంచేయడానికి, వుపాధ్యాయుల సంక్షేమ నిధికి కూడా విరాళాలు ఇవ్వాలి.

అధ్యాపకుల ప్రతిపత్తి పెరుగుదల

(శ్రీ పి. ఎన్. కిర్పాల్)

దేశానికి స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి మనం దేశంలో సాంఘిక, ఆర్థికాభివృద్ధిలో భాగంగా విద్యా పునరేర్పాటుకు విస్తృత కార్యక్రమం ఒకటి ఆరంభించాము. మన కృషి విజయవంతంకావటం అధ్యాపకుని గుణగణాలపైన, అంటే అతని విద్యా ప్రావీణ్యం, వృత్తి శిక్షణ, అతని వ్యక్తిగత లక్షణాలపై చాలవరకు ఆధారపడి వుంటుందన్నది విస్పష్టం, చిరకాలముగా పోషించుకుంటూ వస్తున్న మన సాంప్రదాయాలకు అనుగుణముగా మనం, అధ్యాపకులు ఈ వృత్తికే తమ జీవితం అంకితం చేసినట్లు పనిచేయాలని, విద్యార్థులకు తాము గ్రహించిన ఉత్తమ విషయాలను ఎక్కువ విషయాలను బోధించాలని కోరుతాము. అయితేఉపాధ్యాయుడు సర్వీస్‌లో వున్నతకాలంలోను, రిటైరైన తర్వాతను, లేమికి లోనుగాకుండా చూడవలసిన బాధ్యత సంఘం మీద వున్నదనీ, సంఘంలో అధ్యాపకుడు నిర్వహించే ముఖ్యవిధిని గుర్తించుటకు మార్గాలను అన్వేషించవలసిన బాధ్యత సంఘానిదై వున్నదన్న విషయం మనం విస్మరించరాదు.

అధ్యాపకుల పరిస్థితిని బాగుపరచటానికి స్వాతంత్ర్యం లభించిన తర్వాత కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయి. ఇతర వాటితో పోలిస్తే విద్యకు లభ్యపడే వనరులు తక్కువనీ, విద్యా సౌకర్యాలను పెంపొందించాల్సిన అవసరం అధికంగా వుందనీ గుర్తుంచుకుంటే, అధ్యాపకుల పరిస్థితులలో గోచరించిన అభివృద్ధితో మనం సంతృప్తి చెందవచ్చును. అయితే అధ్యాపకుల పరిస్థితిని బాగుచేయటానికి యింకా చేయవలసి ది చాలా వుందని గుర్తించాలి.

ప్రయిమరీ స్కూలు అధ్యాపకుడు

ప్రయిమరీ స్కూలు అధ్యాపకుని విషయంలో యిదివరకు శ్రద్ధ తీసుకోటం జరుగలేదు. అతని విద్యా ప్రావీణ్యం తక్కువ. అతనికి శిక్షణనింగు గూడా తగినంతగా వుండదు. తక్కువ జీతంతో యింటికి దూరంగా, ఎక్కడో దూరప్రాంతంలో ఎట్టి సౌకర్యాలు లేకుండా అతడు పనిచేయాల్సివుంది. అతడు కొత్త విషయాలు నేర్చుకోనేట్లుగా ఎట్టి కృషి జరుగలేదు. అతడు వృత్తి సామర్థ్యాన్ని పెంపొందించుకోటానికి ఎట్టి సహాయము చేయబడలేదు రిటైరైన తర్వాత అతనికి భవిష్యత్తు శూన్యం.

కాబట్టి ప్రయిమరీ స్కూళ్ళలో ఉపాధ్యాయ వృత్తి బాధాకరమైందిగాను, నిరాశాపూరితమైన అనుభవంగాను తయారైందంటే ఆశ్చర్యం లేదు. మిడిల్ స్కూళ్ళు సెకండరీ స్కూళ్ళలో పరిస్థితులు కొంతవరకు మెరుగ్గా వున్నాయి. అయితే వీటిలో గూడా అధ్యాపకులు అనేక ప్రతిబంధకాలతో బాధపడుతుంటారు. చాలా సెకండరీ స్కూళ్ళు ప్రైవేటు సంఘాలచేత నడపబడుతున్నాయి. అట్టి పాఠశాలలో చాలా వాటిలో సేవా పరిస్థితులు అంత అనుకూలముగా లేవు. రిటైర్మెంట్ సౌకర్యాలు చాలవరకు శూన్యమే ను. వచ్చే ఆదాయానికి అదనముగా మరికొంత డబ్బు సమకూర్చుకోటానికి అధ్యాపకులు తరుచు ప్రయివేటుగా ట్యూషన్‌ల చెప్పవారంభించారు. దీని మూలముగా ప్రజలకు వారిమీద గౌరవభావం తగ్గింది. అధ్యాపకుల దృక్పథాన్ని విస్తృత పరచటానికి, విద్యనభ్యసించటం, ఆర్జించటం మొదలైన విషయాలలో కొనసాగుతున్న అనేకమైన అభివృద్ధులను వారికి తెలియజేయటానికి, యిట్టివాటిపై చేయబడుతున్న కృషి చాలా తక్కువ.

ఉపాధ్యాయుని ఆదాయాన్ని గురించి ప్రథమంలో విచారిద్దాము. దేశీయ విధానాలకింద పనిచేస్తున్న ఎలిమెంటరీ స్కూలు ఉపాధ్యాయునకు, 19వ శతాబ్దారంభంలో, రొక్కరూపంలోను, వస్తురూపంలోను సంవత్సరానికి సుమారు రూ. 60 లభించేది. ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయుల సరాసరి వార్షిక జీతం సుమారు రూ. 89 అని హంటర్ కమిషన్ 1882 లో అంచనా వేసింది. ఆ శతాబ్దాంతానికి అది సుమారు రూ. 91 కు మాత్రం పెరిగింది. 1931-32కు రూ. 174కు, 1946-47 లో రూ. 337 కు అది పెరిగింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి వారి జీతాలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. ప్రయిమరీ స్కూలు ఉపాధ్యాయునికి సరాసరి వార్షిక జీతం యిప్పుడు రూ. 900 పుది. అధ్యాపకుల జీతాలను పెంచటానికి మూడు ప్రణాళికలలోను ప్రతి ఒక్కదానిలోను తగు యేర్పాట్లు చేయబడినాయి. దీనివల్లనే రాష్ట్రాలు అధ్యాపకులకు మంచి జీతాలను ఇవ్వటానికి వీలైంది. ఉదాహరణకు ఒరిస్సాలో మెట్రిక్ పాసుఅయి ట్రెయినింగ్ పొందిన అధ్యాపకుని జీతపు స్కేలు రూ. 100-150. ఆంధ్ర, మైసూరు, పశ్చిమ బెంగాల్‌లలో అది రూ. 80/60 వుంది. మిగతా రాష్ట్రాలలో పరిస్థితి: మధ్యప్రదేశ్‌లో రూ. 90-170, మద్రాసులో రూ 90-140, రాజస్థాన్‌లో రూ. 75-160, జమ్ము-కాశ్మీర్‌లో రూ. 70-160.

జీతపు స్కేళ్ళలో అభివృద్ధి

మిడిల్ స్కూల్ అధ్యాపకులు, సెకండరీ స్కూల్ అధ్యాపకుల జీతపు స్కేళ్ళలో గూడా యిలాగే అభివృద్ధి గోచరించింది. మిడిల్ స్కూల్ అధ్యాపకుని సరాసరి వార్షిక జీతం 1921-22 లో రూ. 893వుంది. అది 1946-47 లో రూ. 571 కి, 1960-61 లో సుమారు రూ. 1,100 కు పెరిగింది. అదే విధంగా సెకండరీ తరగతుల అధ్యాపకుని సరాసరి వార్షిక జీతం 1960లో సుమారు రూ. 1680 వుంది. వీరికిగూడా యిటీవలి కాలంలో జీతపు స్కేళ్ళుపెంచబడినాయి. పట్టభద్రుడై ట్రెయినింగ్‌పొందిన అసిస్టెంట్ టీచర్, ఆంధ్రప్రదేశ్‌లో రూ.130-250జీతపు స్కేలులో నియమించబడుతున్నారు. అదే వర్గానికి చెందిన ఉపాధ్యాయులకు అస్సాంలో రూ. 160-300 స్కేలు, మధ్యప్రదేశ్‌లో రూ. 150-290 స్కేలు, మద్రాసులో రూ. 140-250 స్కేలు, పశ్చిమబెంగాల్‌లోరూ.160-295 స్కేలు యివ్వబడుతున్నది.

కొన్ని రాష్ట్రాలలో అధ్యాపకుల జీతపు స్కేళ్ళు తక్కువగానే వున్నవన్నమాట నిజం. అధ్యాపకుల జీతాలను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఆతురత పడుతున్నాయి. ఇందుకు అడ్డుతగులుతున్నది వనరుల కొరతేను. సమాన అర్హతలు కలిగి, ఒకే రకపు పనిచేస్తూ, వేర్వేరు మేనేజిమెంట్లకింద వున్న స్కూళ్ళలో పనిచేస్తున్న అధ్యాపకులందరికీ రాష్ట్రాలు ఒకే రకపు జీతపు స్కేళ్ళను నిర్ణయించటం ప్రోత్సాహకరమైన విషయం. చాలా రాష్ట్రాలు ఈ విధంగా యూనిఫారం స్కేళ్ళను ప్రవేశపెట్టాయి. ఇతర రాష్ట్రాలు గూడా యీ విధంగా సేంట్రల్ గవర్నమెంటుకు సంబంధించిన సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకుల దీర్ఘకాలపు బాధలను తొలగించగలవనటంలో నాకు ఎట్టి సందేహములేదు.

మద్రాసు పథకం

ఉపాధ్యాయ వృత్తిపట్ల ఉత్తమ స్థాయికి చెందిన వ్యక్తులకు ఆకర్షణ కలుగచేసే నిమిత్తం ఉపాధ్యాయునికి మంచి జీతాలు ఇవ్వడం ఎంతో అవసరమని ఇంతకుముందే పేర్కొన్నారు. తమ వృత్తివ్యాపారంలో తమసంక్షేమంపట్ల సమాజం శ్రద్ధవహిస్తుందని ఉపాధ్యాయులకు నమ్మకం కలుగ చెయ్యడం మరింత అవసరం. స్వాతంత్ర్యంరాక పూర్వం ఒక్క ప్రభుత్వ పాఠశాలలలో పనిచేసే ఉపాధ్యాయులకు మాత్రమే రిటైర్ అయిన తర్వాత పింఛను వచ్చేది. ఇతరులకు అటువంటి సౌకర్యమేమీ వుండేది కాదు. కొంతమందికి విరాళం పద్ధతి ప్రావిడెంట్ ఫండు సౌకర్యం ఉండేది. వారి వృత్తివ్యాపారంలో అవసరాలకు ఇదిఎంతమాత్రం చాలదు. ఈ విషయంలో మద్రాసు రాష్ట్రం ముందంజవేసి మూడు విధాల ప్రయోజనకరమైన ఒక క్రొత్త పథకం ప్రవేశపెట్టింది. దీనిమూలముగా ఉపాధ్యాయులకు పింఛను, ప్రావిడెంటు ఫండు, జీవిత భీమా సౌకర్యాలు లభించాయి. దరిమిలా ఆంధ్రప్రదేశ్, మైసూర్, కేరళ రాష్ట్రాలు ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తమ రాష్ట్రంలో ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. మహారాష్ట్రలో ఈ పథకాన్ని ముందు ప్రాథమిక పాఠశాలోపాధ్యాయులకు వర్తింపచేశారు. ఇతర రాష్ట్రాలు కూడా ఈపథకాన్ని పరిశీలిస్తున్నాయి. చతుర్థ పంచవర్ష ప్రణాళికాంతంలోగా అన్ని రాష్ట్రాలలోనూ, కేంద్రపాలిత ప్రాంతాల్లోనూ ఈపథకం ప్రవేశపెట్టబడగలదనీ ఇందు మూలముగా అక్కడి ఉపాధ్యాయులందరికీ ప్రయోజనం కలుగగలదనీ నేను ఆశిస్తున్నాను.

ఉపాధ్యాయుల పిల్లలకు సౌకర్యాలు

ఉపాధ్యాయుల పిల్లలకు స్కూలు జీతం విషయంలో కొన్ని సదుపాయాలు కల్పించారు. మద్రాసు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ప్రాథమిక, సెకండరీ పాఠశాలోపాధ్యాయుల పిల్లలకు ఉన్నత సెకండరీ విద్యాదశవరకు ఉచితంగా విద్యబోధింపబడుతోంది. ఆంధ్రప్రదేశ్, అస్సాము, బీహారు, కేరళ, పంజాబు, ఉత్తరప్రదేశ్‌వంటి రాష్ట్రాల్లో ఉపాధ్యాయుల పిల్లలకు స్కూలు జీతం విషయంలో ప్రత్యేకకన్సెషన్‌లు కల్పించారు. మైసూరు, మహారాష్ట్ర, గుజరాతు, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఉపాధ్యాయుల పిల్లలకు తక్కువ ఆదాయం వచ్చేవారి పిల్లలకులాగానే స్కూలు జీతం కన్సెషన్‌లు ఉదారంగా కల్పించారు. ఇక విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాథమిక, సెకండరీ పాఠశాలోపాధ్యాయుల పిల్లల్లో ఉత్తములుగా, ప్రతిభావంతులుగా ఎన్నికైనవారికి భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం 500 స్కాలర్‌షిప్పులు ఇస్తున్నది.

మన దేశంలో పూర్వంనుంచీ ఉపాధ్యాయుడంటే ఎంతో గౌరవ ప్రతిపత్తులు ఉంటూ వచ్చాయి. గురువును సాధారణ ఉపాధ్యాయుడుగా మాత్రమే కాక ఇటు సాధారణ మానవుడికీ అటు చక్రవర్తికీ మిత్రుడు, మార్గదర్శకుడు, తత్త్వవేత్తగా పరిగణించడం మన పూర్వ సంప్రదాయం. ఈనాడు ఇద్దరు ప్రముఖ ఉపాధ్యాయులు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులు కావడం, ఇటువంటి ఉన్నత స్థానాలు అలంకరించడం మన పూర్వ సంప్రదాయానికి అనుగుణంగానే ఉన్నది.

ఉపాధ్యాయవృత్తిపట్ల భారతజాతి కృతజ్ఞతను తెలుపుకొనే నిమిత్తం కేంద్రప్రభుత్వం ప్రాథమిక సెకండరీ పాఠశాలలకుచెందిన ఉపాధ్యాయుల్లో ప్రతి సంవత్సరం 95 మందిని

ఉచితము! ఉచితము!!

తెల్లమచ్చలు

1000 మంది రోగులకు ఒక సీసా మందు ఉచితముగా ఇవ్వబడును. త్వరపడి ఇంగ్లీషులో వ్రాయండి.

Bengal Chikitsa Kendra
P. O. Lal Tighra [Gaya]

దివాన్ దేవిడివద్ద 8-9-68
ఆదివారం ఉ॥ 10-00 గం.

వేలం

పెద్ద మొత్తంలోగల రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఐరన్ కమ్ములు, గర్డర్లు, కరుగేటెడ్ జింక్ షీట్లు, నిర్మాణపు వస్తువులు, ఫర్నిచర్, కార్పెట్, ఫ్యాన్సీ ఎలక్ట్రిక్ ఫిట్టింగ్స్, డ్యూరీలు, సైకిళ్లు, నిజాం సుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన ఉపయోగాత్మకమైన వస్తువులు.

సెప్టెంబర్ 7 శనివారం తనిఖీ

జె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్.
ఫోన్: 44111

బహిరంగ ప్రకటన

సుల్తాన్ బజార్ రాయల్ టాకీసు ఎదుట నివసించే గోవర్ధన్ బజాజ్ భార్య శ్రీమతి అయోధ్యాబాయ్ గారు తమకు సుల్తాన్ బజార్ రాయల్ టాకీసు వెనుక (రాంకోట్ నందు గల ఇంటి నెం: 4-4-759 ని అమ్ముటకు నా క్లయింట్ హైదరాబాద్, రిసాలాబజార్ నివాసి అయిన శ్రీ జి. ఈశ్వరయ్యతో కంట్రాక్టు చేసుకొని అడ్వాన్సు కూడా తీసుకొనియున్నది.

శాసన పైన పేర్కొనబడిన యింటికి ఎవరికయిన ఏవిధమైన హక్కు, ఆక్షేపణ వుండియెడల సంబంధించిన డాక్యుమెంట్లతో నేటి నుండి వారం రోజులలోపున దిగువ అడ్రసుతో సంప్రదించగలరు, లేనియెడల అమ్మకం పరిష్కరింపుకొని రిజిష్టరీ చేయించుకోబడును. తదుపరి ఎట్టి అభ్యంతరములు చెల్లవు.

టి. జి. డాన్ వెస్లీ
బి. కామ్, ఎల్ ఎల్. బి.
అడ్వొకేట్
5-2-481, 8సాలా అబ్దుల్లా
హైదరాబాద్- అం. (ప.)

మొయినుద్దౌలా గోల్డ్ కప్
ఆహ్వాన టోర్నమెంట్

2-10-1968 నుండి 20-10-68 వరకు జరుగును. ఈ టోర్నమెంటులో దేశంలో నిపుణులైన సంస్థలు అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీ, స్టేటుబ్యాంక్ ఆఫ్ ఇండియా, కాకా స్పోర్ట్స్ క్లబ్ మరియు బయటి ప్రాంతపు 2 జట్లు పాల్గొనుచున్నవి.

ఎక్కువ లెడర్ చేయుటకుగాను ఎంట్రీరుసుము వసూలుకై వెస్టరన్ గ్యాలరీకి హక్కునిచ్చుటకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్ణయించింది. అభిలాషగల వ్యక్తులనుండి వారు యివ్వదలచిన పైకం పేర్కొనుచు దరఖాస్తులు 15-9-68 లోపున కోరబడుచున్నవి.

ఇతర వివరములను దిగువ సంతకం చేసిన వారినుండి పనిరోజులలో ఉ॥ 9-30 నుండి 10-30, సా॥ 5-30 నుండి 6-30 మధ్యన పొందవచ్చును.

గౌరవ కార్యదర్శి
హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్
ఫతేమైదాన్, హైదరాబాద్
ఫోన్: 32513

సున్నితముగాను, నిరవధికంగాను వ్రాయుటకు

క్రెస్ట్ పెన్స్ (రిజిష్టర్డు)

నమ్మకంగా, మన్నిక అయినవి

సోల్ ఏజంట్లు:

క్రెస్ట్ పెన్ కంపెని
15-6-567, సిద్దంబర్ బజార్: హైద్రాబాద్-12.
(SABA)

ఉచితము

ప్రతి అమావాస్య, పూర్ణిమనాడు మండిగండమాల, కర్ణగడ్డలు, నారిపుండ్లు, చెవిలో చీము మొదలగు అన్ని మొండి వ్రణములకు, ప్రతి ఆది, మంగళ, గురువారములలో కామలా వ్యాధులకు ఉచితముగా ఔషధము ఈయబడును. దూరప్రదేశములనుండు వారికి టప్పాఖర్చుకు గాను రూ. 2-00 ముందుగా పంపుచు వ్యాధి వివరములు తెలిపినచో వారి అడ్రసుపై ఔషధము పంపగలము.

లేబొరేటరీయందు కలియు సమయము: 4 నుండి 8 సాయంత్రం.

అరుణోదయ లేబొరేటరీ రిజిష్టర్డు
(ఆం-ప్ర. గవర్నమెంట్)
ముషీరాబాద్ హైద్రాబాద్-20. A. P.
(దాయరా మార్కెటువద్ద)

దక్షిణాఫ్రికాలోని బ్రిటిష్ వలసలు

తాము నిర్వహించి త్వరలో స్వతంత్రపరుస్తామని డా॥ వెర్వోర్డ్ సంసిద్ధత

ప్రిటోరియా, సెప్టెం 4

దక్షిణాఫ్రికాలోని బ్రిటిష్ వలసలు బెచువానాలాండ్, బసూటోలాండ్, స్వాజీలాండ్‌లను తమ ప్రభుత్వం పరిపాలించి నిర్వహించగలదని దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ వెర్వోర్డు గత రాత్రి ఒక సూచన చేశాడు. వీటిని స్వయం పాలన పద్ధతిగల లాటుస్థాన్‌లుగా దక్షిణాఫ్రికా నిర్వహిస్తుందని కూడా ఆతడు పేర్కొన్నాడు.

దక్షిణాఫ్రికా నుండి కొందరు కాందిశీకులు వెళ్ళి యీ మూడు బ్రిటిష్ వలసల్లోనూ స్థిరపడ్డారు. దానితో ఇటీవలగా ఈ వలస ప్రాంతాలకూ బ్రిటన్‌కూ మధ్య సంబంధాలు బెడసే వాతావరణ మేర్పడింది.

ఈ మూడు వలసలకు దక్షిణాఫ్రికా పరిపాలనాధికారంఉన్నట్లయితే బ్రిటన్ పాలనలోకన్న త్వరగా సమర్థవంతంగా ఆ వలసలకు స్వాతంత్ర్యము ఆర్థిక సౌష్ఠవం కల్పిస్తామని డాక్టర్ వెర్వోర్డు అన్నాడు.

ఈ ప్రకటనపై బ్రిటిష్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు వ్యాఖ్యానిస్తూ బెచువానా లాండ్, బసూటోలాండ్, స్వాజీలాండ్‌లకు దక్షిణాఫ్రికా రిపబ్లిక్‌కు ఏమీ సంబంధం లేదని ఇది వరకు పలు పర్యాయాలు స్పష్టపరచబడిందన్నారు.

మాలేగావ్ కోట్లాటల్లో మృతుల సంఖ్య 7

మొత్తం 200 మంది వరకూ అరెస్టులు

నాసిక్, సెప్టెం 4

మాలేగావ్ వద్ద గణపతి విసర్జనోత్సవ సందర్భంగా జరిగిన కొట్లాటలు, పోలీసు కాల్పుల్లో చనిపోయిన వారి సంఖ్య 7 కు పెరిగింది. ప్రస్తుతము మాలేగావ్‌లో పరిస్థితి అదుపులోనే ఉన్నట్లు తెలుస్తున్నది.

కొట్లాటలకు దిగినందుకు జనము నుండి 85 మందిని పోలీసులు అరెస్టు చేశారు. కర్ఫ్యూ నిషేధాన్ని ఉల్లంఘించినందుకు 135 మంది అరెస్టు చేయబడ్డారు, అరెస్టయిన వారిలో కాంగ్రెసు ఎం.-ఎల్. ఏ. హమాన్ అన్సారీకూడా ఉన్నారు. అరెస్టయిన వారిని నాసికుకు తీసుకువచ్చారు.

కొట్లాటల సందర్భంగా దాదాపు 25 దుకాణాలు లూటీ చేయబడుటో, దగ్ధంచేయబడుటో సంభవించింది. అధికారులంతా మాలేగావ్ వెళ్ళి నిన్న జరుగవలసిఉన్న ముస్లిం మత సంబంధమైన ఊరేగింపును జరుపవలదని కోరి నిలుపు చేయించారు.

భాండ్వాలో పోలీసు కాల్పులు

ముగ్గురు గ్రామస్థుల మృతి

కలకత్తా, సెప్టెం 4

మూర్షిదాబాద్ జిల్లాకు చెందిన జాంగిపూర్ సబ్‌డివిజన్‌లోని భాండ్వా గ్రామంలో వంద మంది గ్రామస్థులు రెచ్చిపోయి పోలీసులపై దాడి జరుపగా ఆత్మరక్షణకుగాను వారు కాల్పులు జరిపారు. మొన్న జరిగిన ఈ కాల్పుల సంఘటనలో ముగ్గురు చనిపోయారు, పలువురు గాయపడ్డారు.

ఒక రైతుకుచెందిన జనుముపంటను వంద మంది గ్రామస్థులు అక్రమంగా కోస్తున్నట్లు సమాచారమంది పోలీసులు వెళ్ళారు జనులాలీలు, బల్లెములు ధరించి పోలీసులపై తిరుగబడ్డారు. అప్పుడు పోలీసులు కాల్పులు జరిపారు,

ప్రపంచాన్ని ధైర్యంగా ఎదుర్కొనే రీతిన విద్యార్జన చేయాలి

నాగార్జున కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి పి. వి. ఉద్బోధ

నల్లగొండ, సెప్టెం 4

పరీక్షల్లో కృతార్థులు కావడానికి మాత్రమే విద్యార్థులు చదువరాదనీ, ప్రపంచాన్ని ధైర్యంగా, విజయవంతముగా ఎదుర్కొనడానికిగాను సంపూర్ణ విజ్ఞానాన్ని సముపార్జించుకునే ఉద్దేశ్యంతో చదువాలని న్యాయ సమాచారశాఖా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నాగార్జున కళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు. ఈ ఉత్సవానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ జి.ఎస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

విద్యార్థి సంఘాన్ని ప్రస్తావిస్తూ. అది వైజ్ఞానిక కార్యకలాపాలకు కేంద్రం కావాలనీ, ఏవోకొన్ని కార్యక్రమాలు చేపట్టి వాటిని విజయవంతముగా అమలు పరచాలని మంత్రి విద్యార్థులకు హితవు చెప్పారు.

విద్యార్థి సంఘం ఎన్నికలు ప్రజాస్వామ్యంలో విద్యార్థులకు శిక్షణ గరపాలనీ, అందుకుగాను సక్రమ పద్ధతులలో ఎన్నికలు నిర్వర్తించాలని మంత్రి పేర్కొన్నారు.

చైనా దురాక్రమణను ఎదుర్కొనడానికిగాను క్రమశిక్షణ అవశ్యకత ఉందని చెప్పారు. స్వాతంత్ర్య లబ్ధి అనంతరం గత పదహారు సంవత్సరాలుగా పంచవర్ష ప్రణాళికల ద్వారా దేశాన్ని పటిష్ఠం చేయడానికీ, జీవన స్థాయిని పెంపొందించడానికీ కృషి చేస్తున్నామని శ్రీ పి. వి. నరసింహారావు అన్నారు.

ఈ ప్రణాళికలు ఆర్థికాభివృద్ధికి ఉద్దేశించబడలేదనీ, మన రక్షణయత్నాలను పటిష్ఠం చేసుకోవడం కూడా భాగమేననీ, సమస్యలన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొనాలనీ మంత్రి చెప్పారు.

అంతకుముందు ప్రిన్సిపాల్ శ్రీ పి. సి. అస్థానా మంత్రికి స్వాగతము చెబుతూ కళాశాల కార్యకలాపాలను తెలియజేసే నివేదికను సమర్పించారు. ప్రస్తుతం ఈ కళాశాలలో దాదాపు 500 మంది ఉన్నారు. 1938 లో డిగ్రీ తరగతులలో 80 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ఆయన తెలిపారు. చోటు సరిపోని దృష్ట్యా. తరగతులను రెండు షిఫ్టులలో నిర్వహిస్తున్నామనీ, భవనం మొదటి అంతస్థు నిర్మాణానికి అనుమతి ఇవ్వవలసిందిగా ప్రిన్సిపాల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కె. మధుసూదన్ రావు కార్యక్రమ వివరాలు తెల్పగా, అధ్యక్షుడు శ్రీ ఎం. భగవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘానికి ఈ విద్యార్థులు అయా పదవులకు ఎన్నికైనారు. శ్రీ యుతులు యం. భగవంత్ రెడ్డి (అధ్యక్షుడు); ఎన్. భద్రారెడ్డి (ఉపాధ్యక్షుడు); కె.మధుసూదన్ రావు (కార్యదర్శి); జి. వెంకటరెడ్డి సహాయకార్యదర్శి.

ట్రాలీమెన్‌లో 20 శాతం అప్‌గ్రేడింగ్

రైల్వేబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెం 4

గ్యాంగ్‌మన్‌లలోవలెనే ట్రాలీమన్‌లలో కూడా 20 శాతం మందికి పెర్ గ్రేడు లభించనున్నది.

జాతీయ రైల్వేమెన్ ఫెడరేషన్, రైల్వేబోర్డుల మధ్య నిన్న జరిగిన సంప్రదింపుల్లో యీ నిర్ణయం గైకొనబడింది.

రన్నింగ్ స్టాఫ్ విషయంలో అవరాధము క్రింద రన్నింగ్ అలవెన్సు తగ్గించడ గాని రద్దు పరచడంగాని అనవసరమని కూడా నిన్నటి సమావేశంలో నిర్ణయించబడింది.

రైల్వేవారు ఎక్కడ ఉన్నా వారి పిల్లలు ఎక్కడ ఉన్నా విద్యా వ్యవహారాల్లో అలవెన్సు ఇవ్వడానికి కూడ రైల్వేబోర్డు నిర్ణయించింది.

హయత్‌నగర సమితి సిబ్బంది కృషి

హైద్రాబాద్, సెప్టెం 4

సమితి సిబ్బంది ప్రత్యేక పన్నుల వసూలు ఉద్యమం జరిపి కొత్తపేట, కూర్మాఘట్‌లో వంద రూపాయలు ఇంటి పన్నుల బకాయలు వసూలు చేసిందని హయత్‌నగర్ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ నిరంజన్ లాల్ షా అన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశీలి అల్లూరికి ఆంధ్రావళి అశ్రుతర్పణం

గవర్నర్ శ్రీ నగేశ్

నిన్న మధ్యాహ్నం ఇక్కడ మరణించిన అల్లూరి సత్యనారాయణరాజు ఒక రాజకీయధురంధరుడని అభివర్ణిస్తూ ఆంధ్రప్రదేశ్ అవతరణకు బహుముఖంగా కృషిచేశారని రాష్ట్ర గవర్నరు శ్రీ నగేశ్ నేడు ఇక్కడ అన్నారు. "శ్రీ రాజు మరణవార్త విని విభ్రాంతి చెందాను. ప్రస్తుత దశలో ఆయన అస్తమించడం దేశానికి గొప్పనష్టం" అన్నారు శ్రీ నగేశ్.

యు. ఎన్. ధేబర్

శ్రీ అల్లూరి మరణవార్తవిని తాము చాలా బాధపడ్డామని మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ ఒకప్రదేశంలో తమవిచారాన్ని వ్యక్తపరిచారు.

మగ్దూం మొహియొద్దీన్

శ్రీ అల్లూరి మరణంవల్ల ఆంధ్రప్రదేశ్ ఒక గొప్ప రాజకీయ వేత్తను కోల్పోయింది అస్వస్థులుగా ఉండినప్పటికీ విరామం లేకుండా పనిచేశారనీ కమ్యూనిస్టుపార్టీ తరఫున, వ్యక్తిగతంగానూ తాము వారి కుటుంబానికి తమ సంతాపాన్ని తెలియజేస్తున్నామని శాసన మండలిలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ మగ్దూం మొహియొద్దీన్ పేర్కొన్నారు.

ఎ. ఐ. సి. సి పి. సి. సి.

అల్లూరి మరణంపట్ల అఖిల భారత కాంగ్రెసుకమిటీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తపరిచింది.

అల్లూరి అస్తమయ వార్త చేరిన వెంటనే పి. సి. సి. ఆఫీసు నిన్న మూసివేశారు.

మాడపాటి హనుమంతరావు

శక్తిస్ఫూర్తులు, ఉత్సుకతగల రాజకీయ కార్యకర్త అల్లూరి అనీ, అస్వస్థుడుగా ఉన్నప్పుడుకూడా రాజకీయ జీవితానికి సంబంధించిన పెక్కువిషయాలను ఆయన పరిశీలిస్తుండే వాడనీ, ఆయన మరణంఆకస్మికంగా జరిగిందనీ, అనేక సంవత్సరాలుగా ఆయన తమకు పరిచితుడనీ, ఇటీవలికాలంలో పేర్వేరు హోదాలో- మంత్రిగా, కౌన్సిలర్‌గా ఆయన నిర్వర్తించిన కార్యక్రమాలను తాను చూశాననీ, ఆయన మరణం రాష్ట్రానికి ఎంతోనష్టమనీ శ్రీ మాడపాటి తెలిపారు.

భవానీ ప్రసాద్

అల్లూరిసత్యనారాయణరాజు అకాల మరణం బాధాకరమయిన విషయమనీ ప్రజాపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ భవానీప్రసాద్ సంతాప సందేశంలో పేర్కొన్నారు. జన్మతః అల్లూరి సమర యోధుడనీ, ఆంధ్ర దేశానికీ, కాంగ్రెసునంస్థకు ఆయన మరణం అశనిపాతం అనికూడా శ్రీ ప్రసాద్ తెలిపారు

బనారసీలాల్ గుప్త

నగర మేయరుగా కొత్తగా ఎన్నుకోబడ్డ శ్రీ బనారసీలాల్ గుప్తా తమ సంతాప సందేశంలో నాయకత్వానికి ఉండవలసిన లక్షణాలన్నీ అల్లూరిలో నిండుగా ఉండినవనీ, భారత స్వాతంత్ర్యానికి ఆయన చేసిన అపూర్వ త్యాగాలు, కాంగ్రెసు సంస్థకు ఆయన చేసిన సేవ రాష్ట్ర చరిత్రలో ఒక వినూత్నాధ్యాయాన్ని సృష్టించినవని అన్నారు. అభివృద్ధి నిరోధక శక్తులను పారద్రోలి, కాంగ్రెసులోనూతనశక్తి సృజించనేనే. ఆయన త్యాగనిరతిని సంతరించుకోవడం ద్వారానే ఆయనకు ఆత్మశాంతి కలుగుతుందని అన్నారు.

ఎర్రం సత్యనారాయణ

హైద్రాబాదు నగర కాంగ్రెసు సంఘ కార్యదర్శి, శాసన పరిషత్తు సభ్యుడు అయిన శ్రీ ఎర్రం సత్యనారాయణ ప్రస్తుత పరిస్థితిలో అల్లూరి మరణించడం పెద్దలోటు అన్నారు.

పిల్లల మర్రి

కమ్యూనిస్టు పార్టీ తరఫున శాసన సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు శ్రీ అల్లూరి గొప్ప దేశభక్తుడు అని ప్రశంసించారు.

పట్టాభి రామారావు

రాజకీయ ధురంధరుడయిన శ్రీ అల్లూరి ఆంధ్రప్రదేశ్ నిర్మాణములో మహోన్నతమయిన భూమికను నిర్వహించాడు. కాంగ్రెస్ సంస్థను పటిష్ఠం చేయాలని ప్రతి ఒక్కరూ ఆతురతతో ఉన్న నేటి తరుణంలో ఆయన మరణం గొప్పలోటు: వ్యక్తిగతంగా నేను ఒక ఉత్తమ స్నేహితుని పోగొట్టుకున్నాను"అని ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఇలా తమ సంతాపాన్ని వ్యక్తపరచారు.

డాక్టర్ లక్ష్మీనరసయ్య

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మరణవార్త విని తవలెంతో బాధ కలిగిందనీ, దేశంకోసం అనేక బాధలుపడ్డ దేశభక్తుడనీ, ఆంధ్రప్రదేశ్ అట్టి నిజమయిన దేశభక్తుని కోల్పోవడం దురదృష్టకరమని పరిశ్రమల మంత్రి డాక్టర్ యమ్. ఎన్. లక్ష్మీనరసయ్య ఆవేదనను అభివ్యక్తపర్చారు.

నూకల రామచంద్రారెడ్డి

"అల్లూరి సత్యనారాయణరాజు మరణవార్త విని నేను తోబాధపడ్డాను. దేశానికి- ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌కు ఆయనఅమోఘమైన సేవలుఒనర్చారు సంస్థకోసం అలాటి దేశభక్తులు శాశ్వతమైన తరుణంలో ఆయనపోయారు" అని రిహెబిలిటేషన్ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తమ సానుభూతిని తెలిపారు.

బి. వి. గురుమూర్తి

సంస్థకు ప్రజలకు సేవ చేయడానికి దురంధరులు అవసరమున్న తరుణంలో ఆంధ్రనాయకులలో అగ్రగణ్యుడైన శ్రీ అల్లూరి పరమపదించారు. అని కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి అన్నారు.

పి. వి జి. రాజు

అల్లూరిమరణం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ బాధ లిగించిందనీ, స్వాతంత్ర్యోద్యమములో పాల్గొనడమే కాకుండా, స్వాతంత్ర్యలబ్ధి అనంతరం కూడా ప్రజలకు అల్లూరి సేవచేశారని విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు అన్నారు.

వి. బి. రాజు

శ్రీ అల్లూరి మహా యోధుడనీ, నాయకుడనీ శ్రీ వి. బి. రాజు అన్నారు.

బి. వి. సుబ్బారెడ్డి

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు ఆకస్మిక మరణవార్త తెలియగానే తాము అమితంగా బాధపడ్డాననీ ఆయన గొప్పదేశభక్తుడనీ, దేశంకోసం పాల్పడిన మహాయోధుడనీ అసెంబ్లీ స్పీకరు శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

ఏ, బలరామిరెడ్డి

అల్లూరి మరణంవల్ల తాను ఒక గొప్పమిత్రుడిని కోల్పోయానని, అస్వస్థులుగా ఉన్నప్పటికీ, రోగంతిరుగుముఖం పట్టగలదని భావించబడిందనీ, కానీ భగవదిచ్ఛ నేడీవిధంగా ఉందిఅనీ వ్యవసాయమంత్రి శ్రీ బలరామిరెడ్డి తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

నవ్యాంధ్ర కళాకేంద్రం

సామాన్య కుటుంబంలో జన్మించి. స్వాతంత్ర్య సమరంలో యోధాగ్రేసరుడుగా దేశసేవచేసి, స్వశక్తివల్ల ఉన్నత విద్యావంతుడై అఖిల భారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి పదవి నిర్వహించి, మంత్రిపదవి పొందుడుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మహోన్నత సేవయొనర్చిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మరణానికి నవ్యాంధ్ర కళాకేంద్రం, సికింద్రాబాదు జోహారులర్పిస్తున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రజలేకాదు భారతీయులు ఉన్నంతకాలం "అల్లూరి" వంశనామధేయం, గర్వకారణం, చిరస్మరణీయం, వారిజీవితం ఆదర్శనీయమని వారిఆత్మ శాంతికి ప్రార్థించబడింది.

హరిజన వసతి విద్యార్థుల సంతాపము

అకుంఠిత దేశభక్తుడు, అనుపమ రాజకీయవేత్త స్వాతంత్ర్య సమరంలో 72 గాయములతో తెల్లదొరల నెదిరించిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, ఆంధ్రావళిని, వీడిపోయినందుకు హరిజనవసతి విద్యార్థులు నేడు ఉదయము 8 గంటలకు సంతాపసభ జరిపి తమ ప్రగాఢ సంతాపము వెలిబుచ్చారు.

మహారాష్ట్ర మంత్రులు కొందరి తగ్గింపు

ముఖ్యమంత్రి శ్రీ కన్నంవార్ సూచన

బొంబాయి, సెప్టెంబరు 4

కామరాజ్ పథకము ప్రకారము మహారాష్ట్ర మంత్రిమండలిలో కొన్ని మార్పులు సంభవించవచ్చునని మహారాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నంవార్ రాష్ట్ర కాంగ్రెసు శాసన సభాపార్టీ సమావేశములో నేడు తెలియ జరిచారట.

మంత్రివర్గమునుండి వైదొలిగే మంత్రులు, డిప్యూటీ మంత్రులకు బదులు మరి కొందరిని తీసుకొనేమాటే లేదని కూడా ఆయన తెలియజేశారు.

మహారాష్ట్ర పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వినాయకరావు పాటిల్ కూడా పోటీపడ్డారు. బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ బి. ఏ. భింజీ కూడా హోదాపై ఉభయప్రదేశ్ కాంగ్రెసులకూ మధ్య విభేదాలేమీ లేవనీ సంస్థ అభ్యున్నతికి ఉభయ విభాగాలూ కలిసి పని చేయాలనీఅన్నారు.

విమానం కూలి 82 మందిమృతి

జూరిచ్, సెప్టెం 4

ఈ ఉదయం స్విస్ ఏర్ సంస్థకు చెందిన ఒక కారవిల్ ట్విన్ జెట్ విమానం కూలిపోయిన ప్రమాదంలో 82 మంది చనిపోయారు.

ఈ విమానంలో 72 మంది ప్రయాణీకులున్నారు. ఈ విమానం ఒక ఇటిమీద కూలగా అందున్న వారు కూడా చనిపోవడంతో మృతుల సంఖ్య 82 అయింది.

స్విస్ ఏర్ సంస్థకు చెందిన కారవెల్ విమానం ఈ ఉదయం డ్యూరెనేకు అనుచోటికి సమీపాన ప్రమాదానికి గురైంది. ఇది ట్విన్ జెట్ విమానము కేవలం కొద్దిపాటి దూరానికి మాత్రమే పనికి వచ్చేది. ఇందులో 64 గురు ప్రథమ తరగతి ప్రయాణీకులు లేదా 80 మంది టూరిస్టు ప్రయాణీకులు ప్రయాణం చేయవచ్చు.

ఈ విమానం ఒక ఇంటిమీద కూలిపడినది. వెంటనే విమానం మంటలపాలైంది. ఇల్లు కూడా ధ్వంసమైంది. విమానంలోని ప్రయాణీకులు, ఇంటిలో నివసిస్తున్నవారు కూడా మరణించారు,

ఈ విమానం 74గురు ప్రయాణీకులతో జూరిచ్‌నుండి జెనీవా మీదుగా రోం వెళ్తుండగా జూరిచ్‌నుండి బయలుదేరిన కొద్ది సేపటికే ప్రమాదానికి గురైంది.

విమానం కూలిపోయే ముందు విమానంలో పెద్ద పేలుడు జరిగిందని స్విస్ వార్తా సంస్థ తెలుపుతున్నది. ఆకాశంలోనే విమానానికి నిప్పంటుకొన్నదని చూసినవారు చెప్పారు. కూలిన విమానం పేలాది ముక్కలుగా ధ్వంసమై పోయింది.



గజ్వేల్‌లో 37 మంచి నీటి బావుల త్రవ్వకం

సమితి స్థాయి సంఘం నిర్ణయం

మెదకు, సెప్టెం 4

గజ్వేల్ పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ యమ్. ఇమ్‌రెడ్డి అధ్యక్షతన సమితి స్థాయి సంఘం గతవారం సమావేశమైనది. బావి ఒక్కంటికి 3500 రూపాయల వ్యయంతో సమితిలో 37 మంచినీటి బావులు త్రవ్వాలన్న ప్రతిపాదనను స్థాయి సంఘం ఆమోదించినది.

తాము నివారక పనుల క్రింద ఈవరకే చేపట్టబడిన ధర్మారం- దామరకుంట రోడ్డును అప్‌గ్రేడ్ చేయాలన్న ప్రతిపాదనను కూడా ఆమోదించినది.

గుర్రంగూడాలో బాలలకు మధ్యాహ్న భోజనవసతి

హైద్రాబాదు, సెప్టెం 4

హయత్‌నగర్ పంచాయతీసమితిలోని నాదెరగోల్ పంచాయతీక్రింద గల గుర్రంగూడా గ్రామములో మధ్యాహ్నభోజన పథకానికి సమితి అధ్యక్షుడు శ్రీ మధుసూదన్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సర్పంచు శ్రీ జి. చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. మధ్యాహ్నభోజనాలు రానున్న తరం ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా బాలలకు పాఠశాలకు వెళ్ళాలనే మనస్తత్వాన్ని రూపొందిస్తుందని శ్రీ మధుసూదన్ రెడ్డి అన్నారు. దాదాపు 60 మంది బాలలకు మధ్యాహ్న భోజనాలు పెట్టారు.

ప్రతి వంతుడైన ఒక హరిజన విద్యార్థికి 20 రూపాయల మెరిట్ స్కాలర్‌షిప్ ఇవ్వబడింది.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాదు నుండి కిలే), 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 గాంధీ మార్గము, 7-30 కంఠపాటి అక్కాజీ రావు: వీణ, 8-00 అం-వా, 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానము, 11-40 మాధ్యమిక పాఠశాలలకు మనపొరుగు మైసూరురాష్ట్రం ప్రసరము సి.సుశాపిణి బృందగాన: మాంటోస్పోరి స్కూలు విద్యార్థులు, 12-10 భారత దేశము-చైనా భూతం, 12-20 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రంగవల్లి స్త్రీల కార్యక్రమం, 1-40 హి-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 నేటివిశేషం, 6-20 గ్రామస్థుల కార్యక్రమము (గ్రామీణ రేడియో గోష్ఠి), 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము, 7-45 సంగీత కచేరీ (మద్రాస్ నుండి కిలే), 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 భారత్-చైనా భూతం, 9-25 స్వరలహరి, 9-30 నాటిక (హైదరాబాద్ నుండి కిలే), 9-45 చిత్తూరు సుబ్రహ్మణ్య పిళ్ళె, 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాద్-ఎ

శుక్రవారం సెప్టెంబరు 6

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని అగస్త్యకృత లక్ష్మీస్తవం (శ్రీ నాథుని శాశికుడం), 6-55 సూక్తి ముక్తావళి: ఖురాన్-ఇ-షెరీఫ్, 7-00 తె-వా. 7-15 గాంధీ మార్గం (విజయవాడనుండి కిలే), 7-30 గేయమాలిక. 7-45 ప్రభావతి ముషిఫ్: తుమ్రీ, 8-00 అం-వా, 8-15 దేశభక్తిపాటలు కె. శారదా శ్రీనివాసన్ బృందము, 8-30 కె. రాజలక్ష్మి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి కిలే), 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ, 12-30 కార్మికుల కార్యక్రమము [విజయవాడనుండి కిలే], 1-00 రంగవల్లి విజయవాడనుండి కిలే), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-10 ఉ-వా, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 మరాటీ శోతలకు, 7-00 తె-వా, 7-15 గాంధీవధ్ [ఉర్దూ], 7-45 కర్ణాటక సంగీత కచేరి మద్రాసునుండి కిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అల్లుని అదృష్టము నాటిక రచన: చల్లా వెంకటకృష్ణశర్మ, 9-45 ప్రభావతి ముషిఫ్: ఖయాల్, 10-00 మల్లికార్జున్ మన్సూర్: ఖయాల్, 10-30 అ-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి, జనగణమన.

కడప

(252.1 మీ-1190 కిలోసై)

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 12 10 కదంబ, 2-00 వాతావరణ సూచన, తె. రాజలక్ష్మి, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (విజయవాడనుండి కిలే), 9-15 భారత్-చైనా భూతము, 9-25 విరామ సంగీతము, 9-45 నేతి శ్రీరామశర్మ, 10-35 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి, జనగణమన.

17 వ వారం
వాసు ఫిల్మ్స్ (మద్రాసు)
భలే సా

మెసర్ కల్యసూర్యనారాయ

ఉప్పాస్ ఎండ్ కమిషన్ ఏజంటు

నెం. 41412 (422 62)

హైదరాబాద్, సెప్టెం 4

(క్వింటల్ ధరలు)

(క్వింటల్ అంటే 100 కిలోగ్రాములు)	
పాలాకులుబియ్యం	57-00 60-00
కుజులు	62-00 64-00
19 నెంబర్లు	54-00 59-00
దొడ్డబియ్యం	52-00 53-50
బసంగి	53-00 55-00
నానకరాములు	60-00 64-00
బంగారు తీగెలు	70-00 72-00
గొట్టెబియ్యం	48-00 51-00
24 నెంబర్లు	68-00 70-00
ఎస్.కె.కె. బియ్యం	67-00 70-00
కొత్త సాంబర్లు	65-00 78-00
పాతసాంబర్లు	68-00 78-00
కుసుమబియ్యం	61-00 62-00
పచ్చజొన్నలు	82-00 88-00
తట్టజొన్నలు	29-00 87-00
తెల్లజొన్నలు	40-00 46-00
పసుపు	140-00 146-00
కందులుపెద్దవి	62-00 64-50
కందులుచిన్నవి	55-00 62-50
మినుములు	58-00 64-00
సెనగలు	48-00 46-50
పెసలు	85-00 40-50
ఉలవలు	80-50 81-00
బెల్లం	110-00 118-00
మిరపకాయలు	180-00 270-00
చింతపండు	45-00 65-00
ఉల్లిగడ్డ	27-00 30-00
యెల్లిగడ్డ	80-00 85-00
తెల్లనువ్వులు	85-00 100-00
ఆముదాలు	55-00 58-00
ధనియాలు	65-00 70-00
కుసుమలు	44-00 47-00
ఇలాతిపల్కు పెద్దది	108-00 112-00
ఇలాతిపల్కు సం॥1కి	78-00 85-00
బన్సిగోధుమలు	52-00 65-00
శర్బతిగోధుమలు	51-00 57-00
కందిపప్పు పెద్దది	85-00 89-00
కందిపప్పుచిన్నది	77-00 79-00
సెనగపప్పు	58-00 56-00
మినుపపప్పు	90-00 95-00
పెసరపప్పు	60-00 66-00
పల్కు నూనె 10కిలో	19-70 19-81
కల్నిపిండి	26-00 26-25
పత్తిగింజలు	84-00 88-00

ప్రకటన

సమస్త జనులకు తెలియచేయునదేమనగా ఫతేనగర్ వద్ద ఖుష్కీ, తరీ భూమి సర్వే నెంబర్లు 20, 21, 22, 26, 27 మొత్తం 19 ఎకరాలు శ్రీ మహ్మద్ ఉమర్ అలి తండ్రిపేరు మహ్మద్ మారూఫ్ అలి ఫతేనగర్ నివాసి హైద్రాబాద్ వెట్టనుండి హైద్రాబాద్ ఆల్విన్ ఉద్యోగుల పారిశ్రామిక సహకార గృహనిర్మాణ సొసైటి లిమిటెడ్ కొనదలచినది. ఈ భూమి యజమానులు ఎకరమునకు రు. 6,500 చొప్పున పై సర్వే నెంబర్లు 19 ఎకరాలు అమ్ముటకు ఒప్పందం చేసుకున్నారు. భూమి మొత్తం ఖరీదులో 4వ భాగం ద్రవ్యం యజమానులకు చెల్లించనైనది.

పై భూముల కొనుగోలులో ఎవరికైనా నా ఎట్టి ఆక్షేపణ లేక హక్కు కుక్కములున్నచో ఈ సొసైటి కార్యదర్శికి తమ క్లెయిములను ఆక్షేపణలను తగు ప్రతములతోసహా ఈప్రకటన తేదీ లగాయతు వారం రోజుల లోగా తెలుపుకొనవలెను. ఈ గడువు తర్వాత చేయబడు ఆక్షేపణలు చెల్లనేరవు. భూమి కొనుగోలు ఒప్పందము పూర్తి చేసుకొని రిజిస్టరీ చేసుకొనబడుతుంది.

ఎస్. జి. సి. కేశవులు (కార్యదర్శి)

ఎస్. ఆర్. డి. నెం. 852
సనతీనగర్ హైద్రాబాద్
తేది 4-9-1968

హైద్రాబాద్ ఆల్విన్ ఉద్యోగుల
పారిశ్రామిక సహకార గృహ వసతి
సొసైటి లిమిటెడ్.

రేపు సా॥ 2-30 గం॥ గొప్ప విడుదల

అంజలీ పిక్చర్స్:

"ఋణానుబంధం"

(తెలుగు)

తా: అంజలీదేవి, నాగేశ్వరావు, గిరిజ, రేలంగి, సూర్యకాంతం, గుమ్మడి,

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య

నిర్మాణం, సంగీతం: ఆదినారాయణరావు

రాజేశ్వర్- సికింద్రాబాద్

రేపు సా॥ 3-30 నుండి ప్రారంభం

భక్తిగీతాల పాడటానికై జీవితాన్ని అంకితంచేసిన మహాపురుషుడు అతని పాటలు మానవత్వానికి అమరసందేశాన్నిచ్చాయి!

పండిట్ ఇంద్రా సమర్పించు:

నానిభాయ్-కో-మాయెరో

(నర్సీభగత్) (రాజస్థానీ - హిందీ)

తా: అనితాగుహ, మనహర్ దేశాయ్, ఆగా, బి. ఎం. వ్యాస్ సాహుమోడక్.

దర్శకత్వం: కమల్ దధీచ్ సంగీతం: పండిట్ శివరాం

మనోహర్- సికింద్రాబాద్

ఆఖరి రోజు కృష్ణా - హైద్రాబాద్

రేపు ఆదివారం ఉ॥ 11-30 కు నౌరంగ్‌లో ప్రత్యేక ఆటలు:

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల

Edited Printed published by N. Narotham Reddy M A. for the Golkonda publications Ltd at Golkonda printing press Hyderabad A. p

రాకపోకలు

విద్యామంత్రి శ్రీ పి. వి. జి. రాజు సెప్టెంబరు 7వ తేదీన ఉదయం 8గంటలకు బయలుదేరి నిజామాబాదు అర్తారు. అక్కడ గిరిరాజ్ ప్రభుత్వ వెట్నునకళాశాల విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేసి అదేరోజు రాత్రి 7 గంటలకు రాజధానికితిరిగి వస్తారు.

విద్యుచ్ఛక్తి, నేత్రపునీటి వనరుల శాఖామంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి 1968సెప్టెంబరు 4వ తేదీన విమానంలో ఢిల్లీకి వెళ్లారు. సెప్టెంబరు 9వ తేదీ ఆయన రాజధానికి తిరిగి వస్తారు.

ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి సెప్టెంబరు 5వ తేదీన సికింద్రాబాదు నుంచి జి.టి. ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి ఢిల్లీ వెళ్తారు. అక్కడ గ్రామీణ స్వచ్ఛంద సేవక దళం, రక్షణ శ్రామిక శిబిరాలకు సమావేశంలో పాల్గొని సెప్టెంబరు 11వ తేదీ ఉదయం 5-45 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు.

.....

గద్వాలలో గుమాస్తా సంఘం

గద్వాల, సెప్టెం 4

ఆగస్టు 31వ తేదీ శనివారంఉదయం స్థానిక శ్రీ లక్ష్మీకేశవరెడ్డి అండ్ బ్రదర్స్ నూనె ఫ్యాక్టరీలో గుమాస్తా సంఘ సర్వసభ్య సమావేశం జరిగింది. నూతన కమిటీకి యీ క్రింది వారిని యెన్నుకున్నారు. ఎన్నికలు యేకగ్రీవంగానే జరిగినవి.

అధ్యక్షులు; శ్రీ ఏ. నారాయణ, బి. ఎ. ఎల్ ఎల్. బి. అడ్వొకేట్, ఉపాధ్యక్షులు: శ్రీ ఆర్. మల్లారి రావు, కార్యదర్శి: శ్రీ కె. భీమన్న. కోశాధికారి: శ్రీ కె. మాసన్న, సభ్యులు: శ్రీ కె. నర్సప్ప; ఇన్‌గూరు యె కన్న, జి. తిమ్మన్న, శ్రీ సులేమాన్, శ్రీ బి. నర్సింలు, శ్రీ జి. పాండు, శ్రీ కె. నాగన్న.

సమితిలో దక్షిణ వీట్నాం సమస్యపై చర్చ

ఆఫ్రేషియా రాజ్యాల నిర్ణయం

న్యూయార్క్, సెప్టెం 4

ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధిసభ ఈ నెల 17 న ప్రారంభమైనతర్వాత ప్రాధాన్యస్థాయినిచ్చి దక్షిణ వీట్నాం పరిస్థితిపై చర్చ జరిపించాలని 56 రాజ్యాల ఆఫ్రేషియావర్గం నిర్ణయించింది.

సీరాలోన్ శాశ్వత ప్రతినిధి గిర్వాన్ కలీల్ అధ్యక్షతన గత రాత్రి సమావేశమైన ఆఫ్రేషియావర్గము దక్షిణ వీట్నాం పరిస్థితికి సమితి సమావేశంలో ప్రాధాన్యమిచ్చి చర్చించాలని కోరింది.

దక్షిణ వీట్నాంలో మానవహక్కులను ఉల్లంఘిం చి రాజకీయత్వం ప్రదర్శించబడుతున్నదంటూ ప్రత్యేకంగా ఐక్యరాజ్యసమితి సమావేశం కావాలనీ దక్షిణ వీట్నాం బౌద్ధుల సమస్యచర్చించాలనీ సింహళ ప్రతినిధి గుణవర్ధనే అంతకుపూర్వం కోరారు. దక్షిణ వీట్నాంలోని అధికసంఖ్యాక బౌద్ధులను కాథలిక్ ప్రభుత్వం అణచివేస్తున్నట్లు పేర్కొనబడింది.

త్వరలోనే ఐక్యరాజ్యసమితి సమావేశం కానున్నందున ఇతరత్రా ప్రత్యేక సమావేశం పిలుపబడు కాబట్టి ఈ మూరు సమితి అజెండాలో ప్రాధాన్యస్థాయినిచ్చి దక్షిణ వీట్నాం సమస్య చర్చింపజేయాలని ఆఫ్రేషియావర్గం నిర్ణయించింది.

అత్యవసర ఉత్పత్తి సంఘాల ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

హైద్రాబాద్, సెప్టెం 4

అత్యవసర పరిస్థితి ప్రకటించబడిన ఫలితంగా సర్వతో ముఖంగా ఉత్పత్తిని పెంపొందించ వలసిన అవసరాన్ని గుర్తించి అత్యవసర ఉత్పత్తి సంఘాలను నెలకొల్పడానికి ప్రభుత్వం ప్రత్యేకఉద్యమాన్ని ప్రారంభించింది. ఈ సంఘాలు సమర్థంగా పనిచేయగలిగేందుకై హైద్రాబాదులో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడానికి ఇప్పుడు భారత ప్రభుత్వం నిశ్చయించింది. ఈ కార్యక్రమానికి ప్రణాళిక కాసంఘం సభ్యుడు ప్రొఫెసర్ ఎం.ఎస్. థారెజ్ ముఖ్యాధికారిగా హైదరాబాదులోని కార్మిక సంక్షేమ కేంద్రంలో 1968 సెప్టెంబరు 8వ తేదీన మధ్యాహ్నం 12గంటలకు ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర కార్మిక, రవాణాశాఖలమంత్రి ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు. ఈ శిక్షణ అయిదురోజుల పాటు జరుగుతుంది.

—....

ప్రయాణికులను కాపాడిన డ్రైవరు

మెటుపల్లి, సెప్టెం 4

కరీంనగర్ నుండి బయలుదేరి నిజామాబాదుకు పోయే బస్ (నం. ఏ. పి. జడ్, 3086) నేడు మధ్యాహ్నం సుమారు 2 గంటలకు మెటుపల్లికి ఒక మైలుదూరంలో పట్టి వాగువంతెన దాటగానే రోడ్డు ప్రక్క నుండి వస్తున్న రామలచ్చక్కపేట గ్రామనివాసి ఒకరు అకస్మాత్తుగా బస్ ముందు పడ్డాడు. అతనిని కాపాడటకు డ్రైవరు బస్‌ను మరో ప్రక్కకు తీసుకవెళ్లగా బస్ రోడ్ ప్రక్కలో ఊయల విధంగా వూగింది అందులోని ప్రయాణికులంతా తాము మృత్యుముఖంలోకి చొరబడుచున్నామనియే భావించినారు. కాని డ్రైవరు రెప్పపాటు సమయములో తీసుకున్న అతిజాగ్రత్త వలన ప్రయాణికులు ప్రమాదము నుండి బయటపడ్డారు. బస్‌లో దాదాపు 60 మంది ప్రయాణికులుండిరి.

డ్రైవరు బస్ నిలిపి అడ్డంగా పడిన వ్యక్తిని తీసుకపోయి మెటుపల్లి పోలీసు స్టేషనులో అప్పజెప్పినారు.

ఆ విధంగా ఎందుకు అడ్డంపడినావని ప్రయాణికులు అతనిని అడుగగా తాను సంవత్సరంన్నర నుండి హృదయ వ్యాధితో బాధపడుచున్నానని చికిత్స చేయించుకొనుటకు డబ్బు లేదని కండ్లకు నీరు తెచ్చుకున్నాడు.

—....

మహారాష్ట్ర తాత్కాలిక గవర్నరు ప్రమాణ స్వీకారం

బొంబాయి, సెప్టెం 4

మహారాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్. కె. దైనానీ ఈ ఉదయం రాజభవన్‌లో తాత్కాలిక గవర్నరుగా ప్రమాణ స్వీకారం కావించారు. హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి వై. ఎస్. టాంజే ప్రమాణాన్ని స్వీకరింపజేశారు.

మహారాష్ట్ర గవర్నర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఐక్యరాజ్యసమితి సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఈ ఉదయమే బొంబాయి నుండి పైకి వెళ్ళారు.

సహచరుని అస్తమయానికి శ్రీబ్రహ్మయ్యసంతాపం

అల్లూరికి జోహార్లు

హైద్రాబాద్, సెప్టెంబరు 4

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మృతిపట్ల ఈదిగువ సంతాప సందేశం వెల్లడించారు:

"రాజకీయాల్లో ఎంతోకాలముగా నాకు సహచరుడు, ప్రియమిత్రుడు పైన శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు ఆకస్మిక మరణవార్తను విని చాలా విచారించుచున్నాను.

1930 సంవత్సరములో శ్రీ సత్యనారాయణరాజు యువజన ఉద్యమములో పనిచేసే రోజులలో ప్రథమముగా ఆయనతో నాకు పరిచయమేర్పడినది. ఆనాడేర్పడిన ఆ పరిచయము ఆయనను నాకెంతో సన్నిహితులను చేసిది. భారత స్వాతంత్ర్య సంగ్రామసమయంలో ఎన్నోత్యాగాలు చేసి, ఎంతోకాలము జైలు జీవితము గడిపిన సాహసశీలి ఆయన. ఆరోజుల్లో తన జీవితమంతా కారాగార వాసమునకు అంకితమిచ్చి సౌఖ్యాలను, ఆరోగ్యాన్ని తృణప్రాయముగా చూచిన త్యాగశీలి, తాను నమ్మిన సిద్ధాంతాల కోసము బంధువులను, మిత్రులను తుదకు తన సర్వస్వము వొదులు కోవడానికి కూడా వెనుదీయని ధైర్యశాలి ఆయన. రాజకీయ విచక్షణాదృష్టి, వాటిని అమలు చేయుటలో దృఢమైన పట్టుదల ఆయనకు ఉగ్రపాలతో అబ్బిన విద్య. జీవితమంతా సంఘర్షణతో గడిపిన విప్లవ వీరుడు. పోరాటములో ఆయనను జయించ గలిగింది ఒక మృత్యువు మాత్రమే. ఆంధ్రదేశం ఒక మణిపూసను పోగొట్టుకున్నది.

ప్రజారంగములో శ్రీ అల్లూరి ప్రతి ఉద్యమంలోనూ పాల్గొన్నారు. ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడుగా, కొంతకాలం, కార్యదర్శిగా కొంతకాలం పనిచేసి ఆంధ్ర కాంగ్రెసును పటిష్ఠంగా నిర్మించిన ప్రతిభాశాలి ఆయన ఆయన సేవలకుఆంధ్ర దేశమూ, ముఖ్యంగా ఆంధ్రకాంగ్రెసు ఆయనకెంతో ఋణపడి యున్నది. కొంతకాలం అఖిలభారత కాంగ్రెసుప్రధాన కార్యదర్శిగా పనిచేసి దేశ రాజకీయాలలో ప్రముఖపాత్ర వహించుటే గాక ఎన్నో సమస్యలను పరిష్కరించగలిగిన ధీశాలి. తన వాదనాబలంతో ముఖ్యముగా ఉత్తేజపూరిత మయిన వాగ్ధాటితో ప్రత్యర్థుల హృదయాలను సైతం చూరగొనగలిగిన మహావక్త. అట్టి మహనీయుడు ఇప్పుడు మనల నుండి వేరుచేయబడటం విధివైపరీత్యం ఆంధ్రదేశమంతా శోకసంతప్తమయిన దనుటలో సందేహంలేదు. ముఖ్యంగా కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవితం చేయుటకు ప్రయత్నం జరుగుచున్న ప్రస్తుతసమయంలో ఆంధ్ర కాంగ్రెసు ఒక మహావ్యక్తిని, సమర్థుడయిన నాయకుని కోల్పోయింది. వారి ఆత్మకు శాంతి కలుగుగాక యని భగవానుని ప్రార్థించుచున్నాను. మాటల ద్వారా వోదార్పుటకు సాధ్యపడని వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

వారు చేపట్టిన ప్రతి కార్యక్రమమును పట్టుదలతో నిర్వహించి కాంగ్రెసు సంస్థ పురోగతికి సాయపడ్డులా కృషిచేసి వారిపట్ల నిజమైన భక్తిశ్రద్ధలను ప్రదర్శించవలసినదిగా కాంగ్రెసు వాదులందరినీ కోరుచున్నాను. ఆ విధముగా వారి ఆత్మశాశ్వతశాంతిపొందగలదని విశ్వసిస్తున్నాను."

.....

8వ తేదీన వేములవాడ సమితి ఉపాధ్యాయుల నిరసన దినం

జూన్ వేతనాలు

చెల్లించబడనందున

వేములవాడ, సెప్టెం 4

వేములవాడ పంచాయతీ సమితి ఉపాధ్యాయులు 8వసెప్టెంబర్‌న "నిరసన దినము" జరుపాలని రాష్ట్రఉపాధ్యాయ సంఘ సమితిశాఖ నిర్ణయం చేసింది. వేములవాడపంచాయతీసమితి అధికారులు ఇంతవరకు ఉపాధ్యాయుల జూన్ నెల వేతనములు చెల్లి పనందుకు అసమ్మతిని ప్రకటించుచూ ఈ నిరసన దినము జరుపవలసినదిగా రాష్ట్ర ఉపాధ్యాయసంఘ సమితిశాఖఆదేశించినది.

జూన్ నెల వేతనముల రొక్కమును తెచ్చుటకై జిల్లాకు తరపున నియమిపబడిన గుమస్తా పరారీయగుటవలన ఈ పరిస్థితిఏర్పడినది. రాష్ట్రఉపాధ్యాయ సంఘము విద్యాశాఖ డైరెక్టర్ జిల్లా అధికారులతో ఈ విషయమున ప్రాతినిధ్యము జరిపినది. విద్యాశాఖాధికారులు జిల్లా జనరల్ ఫండ్స్ నుండి ప్రస్తుతము ఉపాధ్యాయుల వేతనములు చెల్లించవలసిందిగా తెలిసినారు. కాని పంచాయతీ సమితి అధికారులు ఈ విధముగా ఉపాధ్యాయులజీతములు చెల్లింపునకు నిరాకరించారు. వేములవాడ సమితి ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం బ్లాక్ అధికారుల వైఖరిని గర్హించుచు 8వ సెప్టెంబరు 1968 ను "నిరసన దినము"గా జరుప వలసినదనియు ప్రభుత్వమునకు విన్నపములు పంపవలయుననియు ఉపాధ్యాయులు ఆదేశించినది.

విద్యానగర్ ఎస్. వి. ఇ. ఎస్. పాఠశాల విద్యార్థి సంఘంప్రారంభోత్సవం

హైద్రాబాదు, సెప్టెం 4

విద్యానగర్‌లోని ఎస్.వి.ఇ.ఎస్. ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘము ప్రారంభోత్సవం ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్యఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షతన జరిగింది. శ్రీ దివాకర్ల వెంకటావధాని ప్రారంభ ఉపన్యాసము చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ ఏ. సూర్యనారాయణకూడా మాట్లాడారు. శ్రీ ఏ. నారాయణరెడ్డి కృతజ్ఞతలతో ఉత్సవం పరిసమాప్తమైనది.

—

జగిత్యాల శాఖా గ్రంథాలయం

సలహా సంఘాధ్యక్షుని ఎన్నిక

జగిత్యాల, సెప్టెం 4

జగిత్యాల శాఖా గ్రంథాలయ సలహా సంఘం సమావేశం 30 ఆగస్టు జిల్లా లోకల్ బైబరీ అథారిటీ అధ్యక్షులు శ్రీ బి. వెంకటరామారావు అధ్యక్షతన జరిగినది.

శ్రీ కె. మల్లారెడ్డి ఏకగ్రీవముగా అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. శ్రీ బి. వెంకటరామారావు సమావేశాన్ని ప్రారంభిస్తూ సలహా సంఘం నియమావళిని వివరించి పోటీలేకుండా అధ్యక్షుని ఎన్నుకొన్నందుకు అభినందనలు తెలిపారు.

జగిత్యాల పురపాలక అధ్యక్షులు శ్రీ జోగయ్య గ్రంథాలయాభివృద్ధికి తమ పూర్తి సహకార మిస్తామని గ్రంథాలయాలే దేశాభ్యుదయానికి మార్గమని అన్నారు.

శ్రీ యం. వి. నర్సింహారెడ్డి మాట్లాడుతూ శ్రీ కె. మల్లారెడ్డి జిల్లా మొత్తానికి తమ గ్రామాన్ని ఉత్తమమైన గ్రామంగా తీర్చిదిద్దారనీ ఆయన గ్రంథాలయాభివృద్ధికి కృషి చేయడములో సందేహంలేదనీ ఉద్ఘాటించారు.

శ్రీ శాంతపురావు (స్థానిక సమితి ప్రెసిడెంటు) శ్రీ పి. రాజిష్టయ్య, శ్రీ కాసు శివరాజంగుప్త కూడా ప్రసంగించారు,

శ్రీ పి నారాయణరావు (బ్రాంచి లైబ్రేరియన్) కృతజ్ఞతలతో సమావేశం ముగిసింది.

—...

నుస్తులాపూరు సమితిలో దళపతులకు శిక్షణ

కరీంనగరు, సెప్టెంబరు 4

కరీంనగరుజిల్లాలోని నుస్తులాపూరు పంచాయతీ సమితిలో 44 గ్రామ పంచాయతీలున్నందున అన్ని పంచాయతీలనుండి ఒక్కొక్క దళపతికి శిక్షణ గరపబడింది. 1968 జూన్‌లో ఐదు రోజులపాటు బ్లాకుస్థాయి శిక్షణశిబిరం నిర్వహించబడింది. సమితి అధ్యక్షులు శ్రీ ముకుందారెడ్డి యీ శిబిరంపట్ల ఆసక్తి చూపారు. ఆ తరువాత శిక్షణ శిబిరాలలో 743 మంది వాలంటీర్లకు శిక్షణ ఇవ్వబడినది.

—

బొగ్గుగనులకు ప్రేలుడు పదార్థాలు

సరఫరాల పరిశీలనసంఘం

న్యూఢిల్లీ, సెప్టెం 4

బొగ్గు గనులకు ప్రేలుడు పదార్థాల అవసరాలు, సరఫరాలవిషయమై పరిశీలించేందుకు ప్రభుత్వ ఒకసంఘాన్ని ఏర్పాటు చేసిందని, గనులు, ఇంధనాల మంత్రిత్వ శాఖ మంత్రి శ్రీ ఒ. వి. అలగేశన్ రాజ్యసభలో చెప్పారు.

ఈ సంఘానికి డెప్యూటీ కోల్ కంట్రోలర్ (ఉత్పత్తి) సమావేశకర్తగా వుంటారు. ఇండియన్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్, ఇండియన్ డిటోనేటర్సు ప్రైవేట్ లిమిటెడ్ బొగ్గు పరిశ్రమ శాఖాధికారి సంయుక్త కార్యవర్గం-పీటి ప్రతినిధులు గూడా ఈ సంఘములో సభ్యులుగా వుంటారు.

ఈసంఘం అప్పుడప్పుడుసమావేశమై ప్రేలుడు పదార్థాల అవసరాలు, సరఫరాల పరిస్థితినీ, ప్రభుత్వం అనుమతించిన ప్రేలుడు పదార్థాలు ఇతరములకు నౌకలపై రవాణా చేసే కార్యక్రమాన్ని సమీక్షించిందని గూడా ఆయన చెప్పారు.

శ్రీ సీతారామ్ జైపూరియా అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానం యిస్తూ శ్రీ అలగేశన్ ఈ ప్రకటన చేశారు.

విద్యార్థులుఉత్తమపౌరులుగా తయారవాలి

నిజామాబాద్‌లోని మంత్రిడాక్టర్ చెన్నారెడ్డి ప్రసంగం

నిజామాబాద్, సెప్టెం 4

విద్యావ్యాప్తికి రాష్ట్రప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రణాళికా మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ఇక్కడి వివరిస్తూ విద్యార్థులు ప్రభుత్వం కల్పించే అవకాశాల వినియోగించుకొని పైకి రావాలని భావి పౌరులగు విద్యార్థుల అభివృద్ధే దేశప్రగతికి పెట్టనికోట అని అన్నారు.

మంత్రి చెన్నారెడ్డి ఇక్కడి మల్టిపర్పస్ హైస్కూలు విద్యార్థిసంఘమునకు ప్రారంభోత్సవం చేశారు. ఈపాఠశాలలో హిందుస్థానీ, మరాటి, తెలుగు బోధనా సౌకర్యాలు కలవు. పూర్వం ఇప్పుడున్నన్ని పాఠశాలలు, కళాశాలలు లేవు. విద్యా సౌకర్యాలు తక్కువగా ఉండేవి. ప్రజా ప్రభుత్వపు ఈ రోజులందు అభివృద్ధికి అన్ని రంగాల్లో అవకాశాలు విస్తరింప బడినవి. కేంద్ర ప్రభుత్వం విద్యపై కోట్ల కొలదిరూపాయల ఖర్చు చేస్తున్నది. రాష్ట్రప్రభుత్వం సాలీనా 28 కోట్ల రూపాయల విద్యపై ఖర్చు చేస్తున్నది. క్రొత్తగా పాఠశాలల స్థాపిస్తున్నది ఉపాధ్యాయులు ఇంకా చాలామంది కావాలని త్రిగుణాశాఖ మంత్రి వివరించారు.

విద్యార్థులుక్రమశిక్షణతోబాధ్యతాయుతంగా మెలగాలని మంచితనానికై పోటీ పడాలని మంత్రి సలహాఇచ్చారు. నేడు 40 శాతం మాత్రమే విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులౌతున్నారని అరువది శాతం తప్పిపోతున్నారని ఎక్కువ సంఖ్యలో పరీక్షలందు తప్పిపోవడంవల్ల నష్టం వాటిల్లుతున్నదని ఉపాధ్యాయుల వేతనాల పెంచి వారి ఆర్థికపరిస్థితిని బాగు చేయాలని ప్రభుత్వము ఈ విషయమై తగుచర్యలు తీసుకుటున్నదని గూడా ప్రణాళికా మంత్రి తెలిపారు.

జిల్లాపరిషత్తు చైర్‌మెన్ వాట్‌పల్లి హన్మంతరెడ్డి భావి పౌరులగు విద్యార్థులు ఉత్తమగుణాల అలవరచుకొనాలని క్రమశిక్షణతో నీతి నిజాయతీతో మెలగాలని దేశ రక్షణకు ప్రథమశ్రేణిలో నిలబడాలని సలహా ఇచ్చారు.

హెడ్మాస్టర్ యాఖూబ్ అలి మంత్రికి, అతిథులకు స్వాగతం చెప్పారు. విద్యార్థి సంఘ అధ్యక్షులు ముత్యం నివేదికను చదువగా మరో విద్యార్థి నర్సయ్య కృతజ్ఞతాభివందనముల తెలిపారు. తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

—

ఆదిలాబాద్ జిల్లాలో పంటలు నష్టపడినచోట శిస్తు వసూళ్ల నిలుపుదల

ఆదిలాబాద్, సెప్టెం 4

అధిక వర్షాలవల్ల పంటలు చెడిపోయిన ప్రాంతములందు శిస్తువసూలు నిలుపుచేస్తూ ఆదిలాబాద్ కలెక్టర్ నర్సింగ్‌రావ్ ఉత్తర్వు చేశారు.

విఠల్ రావు ఎం.ఎల్.ఎ. ఆదిలాబాద్ పంచాయత్ సమితి అధ్యక్షుడు దేవ్‌రావు సుదర్శన్ రెడ్డిగారలతో కలెక్టర్ అధిక వర్షాలవల్ల పంటలకు ఇండ్లకు కలిగిన నష్టాన్ని గూర్చి చర్చించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి మరియు తహసీల్ దార్ వెంట విఠల్ రావు వర్షములవల్ల నష్టపడిన ప్రాంతములచూచారు. వర్షములవల్ల నష్టపడిన వారికి తగుసహాయం ఇవ్వబడుతున్నది.

ఆదిలాబాద్ జిల్లాలో గత నెల 16 నుండి 20వ తేదీ వరకు పడిన వర్షాలవల్ల పైన్ గంగానది పొంగిచాలా భూముల ముంచివేసింది. పంటలకుఇండ్లకు విపరీతనష్టం కల్గింది. రోడ్డు రైలుదారులు చెడిపోయినవి.

—

నేపా పరాజయాలపై లోకసభలో చర్చ

అనుమతికి స్పీకర్ నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెం 4

నేపా పరాజయాలపై రక్షణమంత్రి చేసిన ప్రకటనపై చర్చకు అవకాశము ఇవ్వాలని ప్రకాశ్‌వీర్ శాస్త్రి ఇతర ప్రతిపక్ష సభ్యులు చేసిన ప్రతిపాదనను లోకసభ స్పీకరు అంగీకరించారు.

ఇంకా రక్షణమంత్రి ప్రకటనపై చర్చకు తేదీ నిర్ణయింపబడలేదు. ఈ నెల 9వ తేదీన రక్షణ మంత్రి దేశ రక్షణ పరిస్థితిపై ఒక ప్రకటనచేస్తారని ఆశింపబడుతున్నది.

ఈనెల 16, 17 తేదీలందు అంతర్జాతీయ పరిస్థితిపై లోకసభ చర్చిస్తుంది. ప్రస్తుత కార్యక్రమాన్నిబట్టి పార్లమెంటు ఉభయ సభలు సెప్టెంబర్ 20వ తేదీన వాయిదా పడుతవి.

—

లార్డు అట్లీ రాక

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 4

బ్రిటిష్ మాజీ ప్రధాని లార్డు అట్లీ నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

దేశంలో అటవీ సంపదాభివృద్ధి

శ్రీ సాంగ్రేయా సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

దేశంలో బంజరుగాఉన్న భూమిలో కనీసం మూడోవంతైనా అటవీశాఖకు స్వాధీనపరచి, అడవుల అభివృద్ధికి దోహదం చేస్తే, దేశంలో మొత్తం భూవిస్తీర్ణంలో దాదాపు మూడోవంతు అడవులక్రిందికి వస్తుంది. దేశం సక్రమమైన ఆర్థికాభివృద్ధి సాధించాలంటే అడవులవిస్తీర్ణం కనీసం యీ స్థాయిలో అయినా ఉండాలి.

అటవీ విజ్ఞాన పరిశోధనా సంస్థ వనవిజ్ఞాన కళాశాలల అధ్యక్షులు శ్రీ కె.పి. సాంగ్రేయా యిక్కడ కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సభ్యులతో మాట్లాడుతూ పై విషయం తెలియ జేశారు.

దేశంలో భూమిలో 46 శాతం వ్యవసాయ భూములనీ, 24 శాతము అడవులనీ, 12 శాతం మానవ అవసానికీ, గనులూ మొదలైనవాటికి వినియోగించ బడుతోందని ఆయన తెలియ జేశారు. 18 శాతం భూమి ఎందుకూ పనికిరాకుండా వుందనీ, ఆ భూమిలో అడవులను పెంచితే, దేశ ఆర్థికాభివృద్ధికి దోహదం చేసినట్లే అని కూడా ఆయన అన్నారు.

—

ఉన్నత విద్యా సౌకర్యాలు

న్యూఢిల్లీ, సెప్టెం 4

ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆవరణను సర్వేచేసి, అభివృద్ధికి ఒక బృహత్ప్రణాళికను రూపొందించడానికి ఆ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ఒక పరిపీఠాల సంఘాన్ని నెలకొల్పారని కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ హుమాయూన్‌కబీర్ రాజ్యసభలో శ్రీ సీతారాం జైపూరియా ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియజేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయ ఆవరణ యిరుకుగా వున్నదనీ, విశ్వవిద్యాలయము అమలు జరుపుతున్న అనేక పథకాలు, ఈసంఘ నివేదిక వెలువడేవరకూ జాప్యంచేస్తే, నష్టం కలుగుతుందనీ, అంతేకాక అక్కడి ప్రయివేటు స్థలాల ఖరీదు విపరీతంగా వున్నందున ప్రస్తుతము ఎట్టి సూచనలూ లాభలేదని భావించి ఆ సంఘాన్ని రద్దుచేశారనికూడా ఆయన చెప్పారు. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో అర్ట్స్ కోర్సులలో 6162 మంది, సైన్సు కోర్సులలో 1523 మంది విద్యార్థులు చేర్చుకోబడ్డారని కూడా ఆయన తెలియచేశారు.

(మొదటి పేజీ తరువాయి)

మంది సెకండరీ పాఠశాలల అధ్యాపకులకూ యీ బహు